సీఎం సహాయ నిధి పేదలకు వరం


నవతెలంగాణ -నకిరేకల్

సీఎం సహాయ నిధిపేదలకు వరమని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. సోమవారం పట్టణానికి చెందిన కొండ పద్మ కు రూ.3 లక్షల 50 వేల సహాయ నిధి చెక్కును ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కుటుంబ సభ్యులకు అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉండి దరఖాస్తు చేసుకున్న వారందరిని సహాయ నిధి ఆదుకుంటుందన్నారు. అనంతరం పట్టణానికి చెందిన ఆరుగురు కేతపల్లి మండలానికి చెందిన ఇద్దరు లబ్ధిదారులకు మంజూరైన మైనార్టీ కార్పొరేషన్ రుణాలను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

మిగిలిన సీట్లకు స్పాట్ అడ్మిషన్లు

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

మహాత్మ జ్యోతి బాపులే వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల కళాశాలలో వివిధ కోర్సులలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి ఈనెల 9న స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్టు ఆర్సీఓ షకీన సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అడ్మిషన్లు కావలసిన విద్యార్థులు ‘రఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.నల్లగొండ న్యూ బాలికల పాఠశాల పాఠశాల (రెడ్డి హాస్టల్) నందు ఉదయం 9 గంటల లోగా విద్యార్థులే స్వయంగా ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలని తెలిపారు.



- బీఆర్ఎస్‌లో టికెట్‌కోసం కోసం గ్రూపు విభేదాలు
- ఎమ్మెల్యే కు వ్యతిరేకంగా సమావేశా లు
- గుత్తా వర్గీయులతో దూరంగా ఎమ్మెల్యే

సాధారణ ఎన్నికల సమయం దగ్గర పడుతున్న కొద్ది దేవరకొండ నియోజకవర్గం బీఆర్ఎస్‌లో వర్గ పోరు భగ్గుమంటుంది. ప్రస్తుత ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ కు వ్యతిరేకంగా క్యాంపు రాజకీయాలు చేస్తూ సమావేశాలు నిర్వహిస్తున్నారు. మరో మూడు నెలలు ఎన్నికల సమయం ఉండడంతో నియోజకవర్గంలో ఎన్నికల వేడి మొదలయ్యింది. ఎమ్మెల్యే కు దూరంగా ఉన్న శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి వర్గీయులు ఎమ్మెల్యే చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలకు దూరంగా ఉంటూ ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా నియోజకవర్గంలో సమావేశాలు ఏర్పాటు చేస్తూ, టికెట్ కోసం గుత్తా వర్గం ప్రయత్నాలు ముమ్మరం చేస్తూ, క్యాంపు రాజకీయాలు మొదలుపెట్టింది .టికెట్ ఆశించే నాయకుడు నియోజకవర్గం లో జరుగుతున్న శుభ, అశుభ కార్యాలకు హాజరవుతూ, క్షేత్రస్థాయిలో ఉన్న కొంతమంది ప్రజా ప్రతినిధులను కలుస్తూ కార్యక్రమాలు మొదలు పెట్టారు .వారికి శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అండగా ఉండడంతో ఎమ్మెల్యేకు పోటీగా గ్రూపు రాజకీయాలు బహిర్గతమవుతున్నాయి.

దేవరకొండలో గ్రూపుల గోల

నవతెలంగాణ- దేవరకొండ

నల్గొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గం ఎస్టీకి రిజర్వ్ కావడంతో రవీంద్ర కుమార్ కు పోటీగా అదే పార్టీ నుండి రిటైర్డ్ ఆర్డీవో సక్రు నాయక్ కుమారుడు మున్సిపల్ మాజీచైర్మెన్,ప్రస్తుత ఐదో వార్డ్ కౌన్సిలర్ వడ్త్యా దేవేందర్ నాయక్ టికెట్ ఆశిస్తూ, ఎమ్మెల్యే పై అసంతృప్తితో ఉన్న నాయకులను కలుస్తూ వారిని మచ్చిక చేసుకునేందుకు గుత్తా వర్గం పావులు కదుపుతోంది.ఎన్నికల సమయం సమీపిస్తుండడంతో ఎమ్మెల్యే వర్గానికి చెందిన ముఖ్య నాయకులను మచ్చిక చేసుకునే ప్రయత్నంలో సమావేశాలు ఏర్పాటు చేస్తూ, గ్రూప్ రాజకీయాలకు తెరలేపాయి.మరోపక్క మున్సిపల్ చైర్మెన్ పదవి ఒప్పందం ప్రకారం రెండున్నరేండ్లు ఆలంపల్లి నరసింహ, ఆయన అనంతరం తొమ్మిదవ వార్డ్ కౌన్సిలర్ హనుమంతు వెంకటేష్ గౌడ్ పదవి చేపట్టాలని పార్టీ అధిష్టానం సూచన మేరకు ఒప్పందాలు చేసుకున్నారు.ఒప్పందం ప్రకారం ఆలంపల్లి నరసింహ పదవి దిగాల్సి ఉన్నప్పటికీ గుత్తా సుఖేందర్ రెడ్డి ఆశీస్సులు ఉండడం, ఈ విషయంలో ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ మౌనంగా ఉండడం, ఆలంపల్లి నరసింహ ఒప్పందాన్ని తుంగలో తొక్కాడని చైర్మెన్ పదవి ఆశిస్తున్న హనుమంతు వెంకటేష్ గౌడ్ వర్గం గుత్తా, ఎమ్మెల్యేపై ఆగ్రహంతో ఉన్నారు . మున్సిపల్ చైర్మెన్ పదవి ఒప్పందాన్ని ఎందుకు అమలు చేయడం లేదని ,బీసీలకు అన్యాయం చేస్తున్నారని నియోజకవర్గంలోని కొంతమంది బీసీ నాయకులతో వెంకటేష్ గౌడ్ 20 రోజుల క్రితం స్థానిక ఓ ఫంక్షన్ హాల్ లో సమావేశం ఏర్పాటు చేసి తన ఆగ్రహాన్ని వెలిబుచ్చారు. ఈ సమావేశంపై జిల్లా మంత్రి మందలించినట్టుసమాచారం.

పదవుల- కాంట్రాక్టర్ల కోసమే సమావేశం...

దేవరకొండ నియోజకవర్గంలోని డిండి మండల రుద్రాయ గూడెం గ్రామంలోని ఓ వ్యవసాయ క్షేత్రంలో ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్‌కు వ్యతిరేకంగా జరిగిన రహస్య సమావేశం పదవుల కోసం, కాంట్రాక్టర్ల కోసమే జరిగిందని ఎమ్మెల్యే వర్గం ఆరోపిస్తున్నది. ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ డిండి మండలంలో తమను పట్టించుకోవడంలేదని రెండుసార్లు కష్టపడి పార్టీ కోసం పనిచేసే ఎమ్మెల్యేను గెలిపిస్తే, కేవలం ముగ్గురు, నలుగురు నాయకుల తో ఉంటున్నారని ,మమ్ములను దూరం చేస్తున్నారని గుత్తా వర్గీయులు ఆవేదన వెలిబుచ్చారు.ఇతర పార్టీల నుండి వచ్చిన నాయకులకు ప్రాధాన్యతనిస్తూ, వారికి పనులను ఇవ్వడం ఎంతవరకు సమంజసమని ఎమ్మెల్యే తీరుపై కొందరు మండిపడ్డారు. గుత్తా ముఖ్య అనుచరుడైన వడ్త్యా దేవేందర్ నాయక్ అనుకూలంగా సమావేశం నిర్వహించారు. గెట్ టుగెదర్ విందుకు రావాలని ఆహ్వానించడం వల్ల వెళ్లామని, ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా సమావేశం జరుగుతున్నట్లు తమకు తెలియదని , సమావేశానికి హాజరైన అనంతరం తెలిసిందని మరి కొంతమంది సర్పంచులు ,ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు ఖండించారు. గ్రామ అభివృద్ధి కోసం చేసిన పనులకు బిల్లులు రాక కొంత అసంతృప్తితో ఉన్న మాట వాస్తవమే, కానీ ఎమ్మెల్యే కు టికెట్ ఇవ్వొద్దని తాము బలపరచలేదని కొందరు క్షేత్రస్థాయి ప్రజా ప్రతినిధులు వాపోతున్నారు. అధిష్టానం ఎవరికి టికెట్ ఇచ్చినా వారి గెలుపు కోసం పనిచేస్తామంటున్నారు.

ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా తీర్మానం

నియోజకవర్గంలోని డిండి మండలంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులను పట్టించుకోకుండా, ఇతర పార్టీల నుండి వచ్చిన వారికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని ఆరోపిస్తూ వచ్చే ఎన్నికల్లో రవీంద్ర కుమార్ పార్టీ తరపున టికెట్ ఇస్తే గెలిపించుకునేది లేదని గుత్తా వర్గం తీర్మానించుకుంది .2014, 2018 లో జరిగిన ఎన్నికల్లో మండల నాయకులంతా ఒక్కతాటిపై నిలబడి రవీంద్ర కుమార్ గెలుపు కోసం కృషి చేయడం వల్లనే జిల్లాలోనే అత్యధిక మెజార్టీతో గెలుపొందారని, ప్రస్తుత పరిస్థితుల్లో వ్యతిరేక సాంకేతాలు వినిపిస్తున్నాయి .గుత్తా సుఖేందర్ రెడ్డి ముఖ్య అనుచరుడు వడ్త్యా దేవేందర్ నాయక్‌కు టికెట్ ఇవ్వాలని గుత్తా వర్గం డిమాండ్ చేస్తున్నది. అభివృద్ధి ,సంక్షేమ కార్యక్రమాలు చేపడుతూ నియోజక వర్గంలోని గ్రామాల్లో పర్యటిస్తూ నిత్యం ప్రజల్లో ఉంటూ పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తూ అభివృద్ధి ప్రదాత పేరు పొందిన నాయకుడు రవీంద్ర కుమార్ అని మూడోసారి మళ్లీ గెలుస్తాడని మరోపక్క ఎమ్మెల్యే వర్గం ధీమా వ్యక్తం చేస్తున్నది. వడ్త్యా దేవేందర్ నాయక్ నియోజకవర్గంలోని ప్రజలతో సత్సంబంధాలు లేవని, పార్టీకి యువత అవసరం కానీ, దేవేందర్ కు భవిష్యత్తులో అవకాశం ఉందని, మరికొందరు నాయకులు అనుకుంటున్నారు.

ఖిల్లా పై బీఆర్ఎస్ అభ్యర్థి ఎవరు?

ప్రస్తుతం ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ సీపీఐ పార్టీతో తన రాజకీయ జీవితాన్ని ప్రారంభించి 2004, 2014లో ఎమ్మెల్యేగా గెలుపొందారు. సీపీఐ నుండి గెలుపొందిన రవీంద్ర కుమార్ భవిష్యత్తు రాజకీయాల దృష్ట్యా 2016లో బీఆర్ఎస్‌లో చేరారు. 2018 లో జరిగిన ముందస్తు ఎన్నికలలో బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందారు .రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో మరోసారి విజయకేతనం ఎగరవేసి దుకు సిద్ధమవుతున్న తరుణంలో సొంత పార్టీ నాయకుల నుంచి కొంత వ్యతిరేకత ఎదురవుతోంది. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారిని ఎమ్మెల్యే దూరం పెడుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో గుత్తా సుఖేందర్ రెడ్డి అనుచరులు ఉన్నప్పటికీ ఎమ్మెల్యేకు అనుకూలంగానే ఉన్నారు .దేవరకొండ ,డిండి మండలాల్లో కొందరు ఎమ్మెల్యే పై అసంతృప్తితో ఉండడం వాస్తవం. ఈ రెండు మండలాల్లో ఎమ్మెల్యే చేపట్టే అభివృద్ధి ,సంక్షేమ, పార్టీ కార్యక్రమాల్లో దూరంగా ఉంటున్నారు. దేవరకొండ మున్సిపల్ చైర్మెన్ ఆలంపల్లి నరసింహ ,ఎంపీపీ నల్లగాసు జాను యాదవ్, మున్సిపల్ మాజీ చైర్మెన్ వడ్త్యా దేవేందర్ నాయక్, రైతుబంధు అధ్యక్షులు సిరందాసు కృష్ణయ్య, వీరితోపాటు మండలంలోని ఇద్దరు ,ముగ్గురు సర్పంచులు ,ఎమ్మెల్యేకు దూరంగా ఉంటున్నారు. వీరంతా శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి కి ముఖ్య అనుచరులు. గుత్తా ,ఎమ్మెల్యే కలిసి పాల్గొన్న అభివృద్ధి ,సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొంటారు .మిగిలిన 5 మండలాల్లో ఎమ్మెల్యేపై అసంతృప్తి ఉన్నప్పటికీ కార్యక్రమాలకు మాత్రం హాజరవుతుంటారు. ఎమ్మెల్యేను వ్యతిరేకించి మరొకరికి టికెట్ కావాలని కోరే పరిస్థితి ఆ మండల ప్రజా ప్రతినిధుల్లో కనిపించడం లేదు. మూడుసార్లు ఎమ్మెల్యేగా ఉండడం వల్ల అసంతృప్తి అనేది సహజం. పార్టీ అధిష్టానం కూడా ప్రత్యామ్నాయ మార్గాలను ఆలోచిస్తుంది.బీఆర్ఎస్ పార్టీ చేసే అభివృద్ధి పథకాలు గెలిపిస్తాయని ఆశాజనకంగా నిత్యం ప్రజల మధ్య ఉండే నాయకుడిగా పనిచేస్తున్న రవీంద్ర కుమార్ అని కొందరు పార్టీ నాయకులు అంటున్నారు .రాబోయే ఎన్నికల్లో నియోజకవర్గంలో కారు పార్టీలో లుకలుకలు ఉన్నప్పటికీ అధిష్టానం ఖిల్లాలో ఎవరికి టికెట్ ఇస్తుందోనని నియోజకవర్గం ప్రజలు ఎదురు చూడాల్సిందే .



స్వీపర్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

- -సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి
- -జెడ్పీ కార్యాలయం ముట్టడి
- - డిప్యూటీ సీఈఓ కాళ్లపై పడ్డ మహిళా ఉద్యోగులు

నవతెలంగాణ -నల్లగొండకలెక్టరేట్

మండల పరిషత్, జిల్లా పరిషత్ పాఠశాలలో పనిచేస్తున్న స్వీపర్లను వెంటనే రెగ్యులర్ చేయాలని సీఐటీయూరాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పంచాయతీరాజ్ స్కూల్స్ స్వీపర్స్ యూనియన్ ఆధ్వర్యంలో 43వ రోజు సమ్మె కొనసాగింది. సమ్మెలో భాగంగా సోమవారం జిల్లా పరిషత్ కార్యాలయం ముట్టడించగా రెండు గంటల పాటు ఉద్యోగులందరు బయట నిలబడి ఉన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఈవో కాంతమ్మకు వినతి పత్రం అందజేశారు. మహిళా స్వీపర్లు ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని డిప్యూటీ సీఈవో కాళ్లపై పడి వేడుకున్నారు. ఈ సందర్భంగా తుమ్మల వీరారెడ్డి మాట్లాడుతూ 43 రోజులుగా ఆందోళన చేస్తున్న అసెంబ్లీలో ప్రతిపక్షాలు స్వీపర్ల వేతనాలు పెంచాలని కోరిన ముఖ్యమంత్రి స్పందించకపోవడం సిగ్గుచేటు అని విమర్శించారు. స్వీపర్లు అందరు ఎస్సీ, ఎస్టీ, బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారే అన్నారు. తక్షణమే స్వీపర్లను రెగ్యులర్ చేయాలని, కనీస వేతనం రూ. 26,000 నిర్ణయించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకుంటే మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. తెలంగాణ ఆల్ హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, రాష్ట్ర ప్రభుత్వ ప్రయివేటు మోటార్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షులు భీమగాని గణేష్ ,బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి సలివోజు సైదాచారి ముట్టడిలో పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే స్వీపర్ల సమస్యలను పరిష్కరించి సమ్మె విరమింప చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ స్కూల్ స్వీపర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు పనస నరసింహ గౌడ్, ఉపాధ్యక్షులు పి. ఎల్లయ్య, ఎండి. సత్తార్, మహిళా అధ్యక్షురాలు ఈ. పూలమ్మ, ప్రధాన కార్యదర్శి ఎండి. అనీఫ్, కే. యాదగిరి, కోశాధికారి వెంకట్ నారాయణ, సహాయ కార్యదర్శులు లింగయ్య, మేడిగి నాగయ్య, ఇస్మాయిల్, స్వామి, వి. కోటయ్య, దేవి, కృష్ణవేణి, చెన్న కృష్ణయ్య, సోమలింగమ్మ తదితరులు పాల్గొన్నారు.

మతోన్మాద కుట్రలకు మండుతున్న మణిపూర్

- సీపీఐ(ఎం) యాదాద్రి జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్

నవతెలంగాణ సంస్థాన్ నారాయణపురం



మతోన్మాద కుట్రల మణిపూర్ రాష్ట్రం మండుతుందని సీపీఐ(ఎం) యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి ఎండి. జహంగీర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని అమరవీరుల స్మారక భవనంలో ఆ పార్టీ మండల కమిటీ సమావేశం జి.శ్రీనివాసాచారి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఎన్నడూ లేని విధంగా మత ఘర్షణలు జరుగుతున్నాయన్నారు. అన్నదమ్ముల్లాగా కలిసి జీవిస్తున్న లౌకిక భారతదేశంలో బీజేపీ మత ఘర్షణలను సృష్టిస్తుందన్నారు.కేంద్రంలో ఉన్న బీజేపీ డబుల్ ఇంజన్ సర్కార్ మణిపూర్ లో మత చిచ్చు పెట్టిందన్నారు. రాష్ట్రంల రావణ కాష్టం లాగా జరుగుతున్న ఘర్షణలను నియంత్రించడంలో మణిపూర్ ప్రభుత్వంతోపాటు కేంద్రం పూర్తిగా విఫలం చెందిందన్నారు. మణిపూర్ లో 150 మందిని హత్య చేసినా వందకు పైగా చర్చిలను తగలబెట్టినా పట్టించుకోవడం లేదన్నారు. నగ్నంగా ఊరేగింపు చేసి హత్య చేసిన సంఘటనలు చూసి సమాజం సిగ్గు పడింది కానీ ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి భీరేను సింగ్ మాట్లాడుతూ ఈ ఒక్కటే ఘటన కాదు అనేక ఘటనలు జరుగుతున్నాయని చెప్పడం బాధాకరం అన్నారు. ఆయన్ను వెంటనే తొలగించి అక్కడ రాష్ట్రపతి పాలన పెట్టాలని డిమాండ్ చేశారు. మణిపూర్ మంటలు చల్లారక ముందే హర్యానాలో నువ్వా జిల్లాలో ఇట్లాంటి మతచిచ్చురేపడానికి ఆర్ఎస్ఎస్ మూకలు తెర లేపాయన్నారు.విచ్ఛిన్నకారుల చర్యల వల్ల ప్రజాస్వామానికి ప్రమాదం ఏర్పడుతుందన్నారు.ఈ చర్యలను అందరు ఖండించి సామరస్యాన్ని నెలకొల్పాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దోనూరు నర్సిరెడ్డి, మండల కార్యదర్శి దోడ యాదిరెడ్డి, నాయకులు పిట్ట రాములు,చింతకాయల నరసింహ,ఉప్పలపల్లి బాలకృష్ణ, కడ్తాల భిక్షం,గడ్డం వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులు సత్వరమే పరిష్కరించండి

- అదనపు కలెక్టర్ ప్రియాంక

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్



ప్రజావాణిలో వివిధ సమస్యలపై అర్జీదారులు అందచేసి దరఖాస్తులను అధికారులు సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ సీహెచ్. ప్రియాంక అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్‌లోని నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆమె మాట్లాడారు.ప్రజా సమస్యలపై ఆయా శాఖలకు సంబంధించిన దరఖాస్తులను సత్వర చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లాలో అధిక వర్షాలు పడినందున అన్ని గ్రామ, పట్టణ ప్రాంతాలలో పారిశుధ్య పనులు ఎప్పటికప్పుడు చేపట్టాలని అన్నారు. ప్రజలకు జ్వరాలు, ఇతర వ్యాధులు ప్రబలకుండా సంబంధిత అధికారులు పటిష్ఠ చర్యలు చేపట్టాలని తెలిపారు. జిల్లాలో కళ్యకలకల కేసుల వివరాల నివేదిక అందజేయాలన్నారు.డీఎంహెచ్ఓ మెడికల్ ఆఫీసర్‌తో సమావేశాలు నిర్వహించాలన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా వెబెక్స్‌లో కలెక్టర్ యస్. వెంకట్రావు మాట్లాడారు. వచ్చే ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లా ఎన్నికల ప్రణాళికను (డిస్టిక్. ఎలక్షన్ ప్లాన్) సిద్ధం చేయాలని అలాగే ఈ నెల 8నుండి 11 వరకు రిటర్నింగ్ అధికారులు,జోనల్ , నోడల్ అలాగే పోలీస్ అధికారులతో ఎన్నికల నిర్వహణ, విధివిధానాలపై సమావేశాలు నిర్వహిస్తామన్నారు.రేషనలైజేషన్ పూర్తి చేశామని, జిల్లాలో స్వీప్ కార్యక్రమాలు ఎక్కువగా చేపట్టాలని ఆదేశించారు. వర్షాలు అధికంగా పడినందున జ్వరాలు, డెంగ్యూ , ఇతర వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు.ఆగస్టు 15 న శాఖల వారీగా శకటాలు ఏర్పాటు చేయాలని, అలాగే అన్ని శాఖల ప్రగతి నివేదికలు అందించాలని సూచించారు. ప్రజావాణిలో భూసమస్యలపై 38 దరఖాస్తులు, ఇతర శాఖలకు సంబంధించినవి 7 మొత్తం దరఖాస్తులు 45 అందాయని తెలిపారు. మండలస్థాయిలో ఎక్కువగా ప్రతికూల వార్తలు వస్తున్నాయని అట్టి వాటిపై సత్వరమే స్పందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ సురేష్, ఆర్డీఓ వీరబ్రహ్మాచారి, డీఆర్‌డీఏ పీడీ కిరణ్‌కుమార్, డీపీఓ యాదయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

- కలెక్టర్ ఆర్‌వీ.కర్ణన్

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్



ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిచ్చి సంబంధిత అధికారులు వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అర్‌వీ.కర్ణన్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో నిర్వహించిన ప్రజా వాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జె.శ్రీనివాస్ తో కలిసి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు.పిర్యాదు దారులతో మాట్లాడి పిర్యాదులను సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు.ప్రజావాణి కార్యక్రమం లో ఎక్కువగా ఎస్సి కార్పొరేషన్,గిరిజన సంక్షేమ శాఖ,మహిళా,శిశు సంక్షేమ శాఖ,సర్వే ల్యాండ్ రికార్డ్స్,డిఆర్డిఓ శాఖలకు చెందిన సమస్య ల పై దరఖాస్తులు ఎక్కువగా అందజేశారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

విద్యుత్‌కోతలను నిరసిస్తూ ..

సబ్‌స్టేషన్ ఎదుట బైటాయించిన రైతులు



నవతెలంగాణ-నేరేడుచర్ల

విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్ల రైతుల రోడ్డుపై బైఠాయించారు.మండలంలోని దిర్శించర్ల సబ్ స్టేషన్ ఎదుట గుడుగుంట్ల పాలెం, ముసోడ్డు సింగారం, చెవ్వారిగూడెం, ఎల్లాపురం ఫీడర్ ఛానల్ క్రింద విద్యుత్ ఉపయోగించే రైతులు సోమవారం నేరేడుచర్ల జాన్ పాడు రహదారిపై బైఠాయించారు.ఈ సందర్భంగా రైతులు దొంగల వెంకటయ్య, దిద్దకుంట్ల పురుషోత్తంరెడ్డి మాట్లాడుతూ విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో తమ పంట పొలాలు ఎండిపోతున్నాయన్నారు.సాగర్ నుండి నీరు రాకపోగా బావుల ద్వారా బోర్ల ద్వారా వాటికి విద్యుత్ మోటార్లతో పంటలు సాగు చేస్తున్నామన్నారు.వారం రోజులుగా త్రీఫేస్ కరెంటు ఇవ్వడం లేదని ఎందుకు ఇవ్వడం లేదని సదరు లైన్‌ఫోన్‌కు ఫోన్ చేస్తే స్పందించడం లేదని,తమ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని దీనివలన ముందే వేసిన వరి నారుమళ్ల తడి లేక ఎండి పరిస్థితి ఉందని కొన్నిచోట్ల చల్లిన ఒడ్లు మొలకలు వచ్చి ఎండిపోతున్నాయని రైతులు తమగోడును వెలిబుచ్చారు.అంతకుముందు సబ్‌స్టేషన్‌పరిధిలోని విద్యుత్‌ను పూర్తిగా నిలిపి వేసి రోడ్డుపై బైఠాయించారు. ఇలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై వెంటనే చర్యలు తీసుకుని నాణ్యమైన విద్యుత్‌ను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ రైతులు సుమారు గంటన్నర పైగా రోడ్డుపై బైఠాయించారు.దీంతో నేరేడుచర్ల నుండి జాన్ పాడు వెళ్లే వాహనాలు రోడ్డు కిరువైపులా నిలిచిపోయాయి.సోమవారం కావడంతో ఉదయం స్కూళ్లకు వెళ్లే వ్యాన్లు నిలిచిపోవడంతో విద్యార్థులు కొంత ఇబ్బంది పడ్డారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎస్సై పరమేష్ తమ సిబ్బందితో వచ్చి రైతులకు నచ్చజెప్పే ప్రయత్నం చేసినప్పటికీ వినకపోవడంతో విద్యుత్ అధికారులు వచ్చి విద్యుత్ పునరుద్ధరిస్తూ ఇలాంటి పునరావృతం కాకుండా చూసుకుంటామని హామీ ఇవ్వడంతో రైతులు వెనక్కి తగ్గారు.అనంతరం ట్రాఫిక్ ని క్లియర్ చేశారు.ఈ కార్యక్రమంలో రైతులు సురేందర్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి, రావులకోటయ్య, సైదిరెడ్డి, క్రిష్టిపాటి వెంకటరెడ్డి, ఎల్లాపురం ఫీడర్ ఛానల్ కింద విద్యుత్ ఉపయోగించే రైతులు పాల్గొన్నారు.

పాపం మృతిపై బాధితులను, సిబ్బందిని విచారించిన అధికారులు

నవతెలంగాణ-తుంగతుర్తి



తుంగతుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో శనివారం శ్రీలత ప్రసూతి కాగా పాప మృతి చెందిన సంఘటన జిల్లాలో సంచలనం సృష్టించింది.పాప మృతి చెందిన సంఘటనపై జిల్లా వైద్యశాఖ అధికారులు సోమవారం విచారణ చేపట్టారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు హుజూర్‌నగర్ ఆస్పత్రి వైద్యులు డాక్టర్ ప్రవీణ్ కుమార్, డాక్టర్ వనజ విచారణ అధికారులుగా తుంగతుర్తి ఆసుపత్రికి వచ్చారు. విచారణ సమయంలో మృతి చెందిన పాప తండ్రితో పాటు బంధువులు తమ బాధను విచారణ అధికారులకు తెలిపారు. డాక్టర్ లేకుండానే ప్రసూతి ఎలా చేస్తారని తాము స్టాఫ్ నర్స్ ను ప్రశ్నించామని వీడియో కాల్ ద్వారా ప్రసూతి చేస్తామని స్టాఫ్ నర్స్ తెలిపారని బాధిత బంధువులు తెలిపారు. డాక్టర్ లేకుండా ప్రసూతి వద్దని తమ బిడ్డను సూర్యాపేటకు తీసుకుపోతామని చెప్పిన వినకుండా ప్రసూతి చేశారని చివరకు చనిపోయిన బిడ్డను తమ చేతిలో పెట్టారని బాధితులు ఆరోపించారు. ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం వరకు కాలయాపన చేశారని డాక్టర్ లేకపోవడం వలనే బిడ్డ చనిపోయిందని, సంఘటనకు బాధ్యులైన వారిపై కఠిన చర్య తీసుకోవాలని విచారణ అధికారులను కోరారు.తాము జరిగిన సంఘటనను విచారణ జరుపుతామని తమ విచారణలో తేలిన విషయాలను ఉన్నత అధికారులకు పంపుతామని తెలిపారు.

నవతెలంగాణ
నల్లగొండ
2
మంగళవారం 08 ఆగస్టు 2023



మంత్రి కేటీఆర్ భరోసా

నవతెలంగాణ-చండూరు



గట్టుపల లో నిర్మిస్తున్న ఫార్మా కంపెనీ పనులు నిలిచిపోను న్నాయని రాష్ట్ర ఐటీ పురపాలక ఇండస్ట్రియల్ హ్యాం డ్లూమ్స్ అండ్ టెక్స్టైల్స్ మంత్రి కేటీఆర్ సోమవారం హైదరాబాదులోని మన్నెగూడ లో జరిగిన జాతీయ చేనేత దినోత్సవ వేడుకల్లో గట్టుప్పల్ బీఆర్ఎస్ కన్వీనర్ ఇడం కైలాసం, గ్రామ సర్పంచ్ కుమారి ఇడం రోజా లకు భరోసా ఇచ్చారని తెలిపారు. గట్టుప్పల మండల కేంద్రానికి అవసరమైన నిధులు మండలంలోని అభివృద్ధి పనుల విషయమై మంత్రిగారి దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించినట్లు పేర్కొన్నారు. మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

సివిల్ ఎస్సైగా అనిత

నవతెలంగాణ-చిట్యాల టౌన్



చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని వెంకటాపురం కు చెందిన సాగర్ల అనిత ఎస్సై ఉద్యోగం సాధించారు. 2013 లో ఎంబీఏ పూర్తి చేసిన అనిత ఎస్సై ఉద్యోగం సాధించాలనే లక్ష్యంతో పట్టుదలతో చదివి 2018లో సివిల్ కానిస్టేబుల్ ఉద్యోగం సాధించారు. ప్రస్తుతం హైదరాబాద్ లోని ఎల్ బి నగర్ మహిళా పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తున్నారు. భర్త చిరబోయిన వెంకన్న ప్రోత్సాహంతో కష్టపడి చదివి ఉద్యోగం సాధించారు. వివాహం జరిగి ఇద్దరు పిల్లలు ఉన్నా కూడా ఎస్సై కొలువు సాధించడంతో ఆమెను పలువురు అభినందిస్తున్నారు.

విద్యార్థి సంపూర్ణ విద్యావికాసానికి దోహదపడేది తొలి మెట్టు

- డీఈఓ బొల్లారం భిక్షపతి

నవతెలంగాణ-మిర్యాలగూడ

విద్యార్థి సంపూర్ణ విద్యా వికాసానికి దోహదపడేది తొలిమెట్టు అని జిల్లా విద్యాధికారి బొల్లారం భిక్షపతి అన్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మూడవ విడత ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయులకు ఆంగ్లభాష నైపుణ్యాలపై సోమవారం ఏర్పాటుచేసిన రెండు రోజుల తొలిమెట్టు శిక్షణా కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉపాధ్యాయుల నుండి శిక్షణ లక్ష్యాలు ఆంగ్ల భాష బోధన వ్యూహాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక స్థాయిలో అర్థవంతమైన బోధనా ప్రక్రియలు రూపొందించి విద్యార్థులకు తెలుగు ఆంగ్లం, గణితంపై పట్టు సాధించే విధంగా తొలిమేటి కార్యక్రమాన్ని గతేడాది పాఠశాల స్థాయిలో అమలుపరిచి సత్ఫలితాలు సాధించామని పేర్కొన్నారు. ఉపాధ్యాయులకు బరువులు తగ్గించి బాధ్యత పెంచే విధంగా సబ్జెక్టుల వారిగా హ్యాండ్ బుక్కులు ఇచ్చి విద్యార్థులకు కృత్యాలు తయారు చేయుటకు వర్క్ బుక్కులు కూడా ఇస్తున్నామని తెలిపారు. వాటిని ప్రణాళిక విధంగా అమలుపరచుటకు ఈ రెండు రోజుల శిక్షణా కార్యక్రమం దోహదపడుతుందని చెప్పారు. విద్యాశాఖ పాఠశాల సమయసారని మార్పులు చేసిందని ప్రాథమిక పాఠశాలలు ఉదయం తొమ్మిది గంటల 30 నిమిషాల నుండి సా.4.15 వరకు ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలలు 9.30 నుండి సా 4.45 వరకు నడపాలని నిబంధనలు అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఉపాధ్యాయులు వృత్తిపరమైన అభివృద్ధిని సాధించి విద్యార్థుల సమగ్ర వికాసానికి దోహదపడే నాణ్యమైన విద్యను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎం. బాలాజీనాయక్, మండల ఎఫ్ఎల్ ఎన్ నోడల్ అధికారి సాంబశివరావు స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నర్సిరెడ్డి కోలా శ్రీనివాస్, తిరుపతి, రిసోర్స్‌పర్సన్‌బాలుశ్రీనివాస్‌రెడ్డి,సుబ్బలక్ష్మీపాల్గొన్నారు.



సమస్యలు పరిష్కరించమంటే దాడులు చేయడం సిగ్గుచేటు

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శంకర్

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

విద్యారంగ సమస్యలు పరిష్కరించని కోరినందుకు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకత్వం పైన పోలీసులు దాడి చేయడం సిగ్గుచేటని, దాడిని ఖండిస్తున్నట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో గత మూడేళ్ళుగా పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్ లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ, పేరుకుపోయిన సమస్యలపై ప్రభుత్వం స్పందించాలని కోరుతూ ఆదివారం ఛలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి పిలుపునిచ్చిందని ఈ సందర్భంగా ఆందోళన చేస్తున్న ఎస్ఎఫ్ఐ విద్యార్థి నాయకులను పోలీసులు విక్షచణ రహితంగా దాడి చేసి అక్రమంగా అరెస్ట్ చేసి గోషామహల్, చిక్కడపల్లి, నాంపల్లి, ముషిరాబాద్ పోలీసు స్టేషన్స్ కు తరలించారని పేర్కొన్నారు. నూతన విద్యావిధానం 2020 తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయకుండా అసెంబ్లీలో తీర్మానం చేయాలని గురుకులాలు, సంక్షేమ వసతిగృహాలకు సొంత భవనాలు నిర్మించాలి, తక్షణమే గురుకుల విద్యార్థుల సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు.



తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం

- ఐఎంఏ అధ్యక్షుడు రాపోలు రఘునందన్

నవతెలంగాణ- నకిరేకల్

తల్లిపాలు బిడ్డకు ఎంతో శ్రేయస్కరమని నకిరేకల్ ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ రాపోలు రఘునందన్ పేర్కొన్నారు. సోమవారం ప్రపంచ తల్లిపాల వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక శ్రీ శ్రీనివాస నర్సింగ్ హోమ్ హాస్పిటల్ లో బాలింతలకు నల్లగొండ ఓబిజి సొసైటీ ఆధ్వర్యంలో అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిపాలలో ముఖ్యంగా ఐదు నుంచి ఆరు రోజులు వచ్చే ముర్రుపాలు చాలా విశిష్టమైనవని, దానిలో యాంటీబయడిన్ ఉండటం వల్ల రోగనిరోధక శక్తి ఎక్కువగా పిల్లలకు లభిస్తుందన్నారు. అనంతరం బాలింతలకు, గర్భిణులకు పోషకాహార కిడ్స్, ఐరన్ టానిక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలోహాస్పిటల్ సిబ్బంది వినయ్, హరీష, గణేష్, కరుణాకర్, శివ, వెంకట్, పద్మ, వెంకటలక్ష్మి, నాగమణి, జ్యోతి, జయ పాల్గొన్నారు.



మండలంలో కంచర్ల చంద్రశేఖర్‌రెడ్డి వాల్ పోస్టర్లు కలకలం

- ప్రతిపల్లెలోనూ వెలసిన వాల్‌పోస్టర్లు
- 19 పెద్దవూరకు రానున్న సినీ నటుడు అల్లు అర్జున్

నవతెలంగాణ-పెద్దవూర

పెద్దవూర మండలంలోని అన్ని గ్రామాల్లోనూ గోడలకు,షాపులకు, సినీమా హీరో అల్లు అర్జున్ మామయ్య బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంచర్ల చంద్రశేఖర్‌రెడ్డి వాల్ పోస్టర్లు కలకలం రేపుతున్నాయి. ఈనెల 19న పెద్దవూర మండలం చింతపల్లి గ్రామానికి అల్లు అర్జున్ మామ కంచర్ల చంద్రశేఖర్‌రెడ్డి ఇంటికి రానున్నారు. మండలంలోని బట్టుగూడ గ్రామపంచాయతీ పరిధిలోని కొత్తగూడెం గ్రామంలో రెండు కోట్ల రూపాయల వ్యయంతో నిర్మాణం చేపడుతున్న ఫంక్షన్‌హాల్ ఏర్పాట్లను పరిశీలించుటకు సినీ హీరో అల్లు అర్జున్ వస్తుండడంతో ముందుగానే ఆయన మామ కంచర్ల చంద్రశేఖర్‌రెడ్డి ప్రతి గ్రామంలో వాల్‌పోస్టర్లను ఏర్పాటు చేస్తున్నారు. కంచర్ల చంద్రశేఖర్‌రెడ్డి కేసీఆర్‌ఫౌండేషన్ ఏర్పాటు చేసి పాఠశాల విద్యార్థులకు బ్యాగులు, నోటుబుక్స్ అందిస్తున్నారు. అంతేకాక నియోజకవర్గంలో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. అయితే త్వరలో జరగబోయే నాగార్జునసాగర్ నియోజకవర్గంలో జరగనున్న ఎన్నికలలో ఎమ్మెల్యేగా బరిలో ఉండబోతున్నట్టు మండలంలో చర్చ జరుగుతుంది. లండన్ నుంచి రెండు రోజుల కింద హైదరాబాద్ వచ్చిన ఆయన అల్లుడు అల్లుఅర్జున్ ఈ నెల 19 పెద్దవూరకు రానున్నారు. కంచర్ల చంద్రశేఖర్‌రెడ్డి సాగర్ నియోజకవర్గం నుంచి ఎంఎల్ఏగా బరిలోకి దిగుతుండడం,దాంట్లో భాగంగానే అల్లుడు సినీ హీరో అల్లుఅర్జున్ పెద్దవూరకు వస్తున్నారు. ఎన్నికలు దగ్గర పడుతుండడంతో ముందుగానే తన అల్లున్ని పెద్దవూరకు తీసుకొని వస్తుండడంతో సాగర్ రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కుతున్నాయి.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

నవతెలంగాణ-మిర్యాలగూడ

వైద్య చికిత్స పొందినందుకు సీఎం సహాయ నిధి కింద మంజూరైన రూ.2లక్షల ఎల్ఓసీ చెక్కును ఎమ్మెల్యే భాస్కరరావు సోమవారం బాధ్యత కుటుంబసభ్యులకు అందజేశారు. మాడుగులపల్లి మండలం కుక్కడం గ్రామానికి చెందిన ఆరూరి శ్రీను కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రిలో చేరాడు. శ్రీను ఆరోగ్య పరిస్థితిపై స్థానిక సర్పంచ్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా స్పందించిన ఎమ్మెల్యే వైద్య చికిత్స నిమిత్తం రూ.2లక్షల ఆర్థికసాయాన్ని మంజూరు చేయించారు. పార్టీ ఎల్ఓసి చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు హైదరాబాదులో తన నివాసంలో అందజేశారు. పేదలు మెరుగైన వైద్యం పొందేందుకు సీఎంసహాయనిధి ఉపయోగపడుతుందని తెలిపారు.

మున్సిపల్ కార్మికులకు మెరుగైనవైద్యం కల్పించాలి

- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



విధి నిర్వహణలో భాగంగా చెత్త సేకరణ ట్రాక్టర్ యాక్సిడెంట్లో గాయపడిన మున్సిపల్ కార్మికులకు మెరుగైన వైద్య సౌకర్యం కల్పించాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి,మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ పట్టణ అధ్యక్షులు ఎండి.సలీం, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య డిమాండ్ చేశారు. సోమవారం నల్గొండ జిల్లా కేంద్ర ప్రభుత్వ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న మున్సిపల్ కార్మికులను పరామర్శించయాకె,. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉదయం విధి నిర్వహణలో భాగంగా పట్టణంలోని మూడవ వార్డు లో చెత్త సేకరణ చేస్తూ ఎన్జీవో కాలనీ నుండి యు టర్న్ తీసుకుని లెప్రసీ కాలనీ వైపు వెళుతున్న ట్రాక్టర్ ను అడ్డంకి రహదారి నుండి అతివేగంగా వచ్చిన లారీ ఆక్సిడెంట్ చేయడంతో మున్సిపల్ కార్మికులు దాసరి లక్ష్మణ్, కత్తుల సైదమ్మ, భాషాపాక లక్ష్మమ్మ, లకు తీవ్ర గాయాలయ్యాయి. వారికి మెరుగైన వైద్య సౌకర్యం కల్పించాలని ,చికిత్స పొందుతున్న కాలం వేతనంతో కూడిన సెలవును ఇవ్వాలని డిమాండ్ చేశారు. పరామర్శించిన వారిలో తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి జక్కుల రవికుమార్, మహిళా కన్వీనర్ పెరిక అంజమ్మ ,పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ పేర్ల సంజీవ, కార్యదర్శి పెరిక కృష్ణ, పందుల లింగయ్య, శ్రావణ్ కుమార్, మున్సిపల్ కార్మికులు, జవాన్లు, ఉన్నారు.



రోటరీ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నికలు

నవతెలంగాణ-చిట్యాల టౌన్

చిట్యాల మున్సిపాలిటీ కేంద్రంలో రోటరీ క్లబ్ ఆఫ్ చిట్యాల (3150) నూతనంగా ఏర్పడిన కమిటీ ప్రమాణ స్వీకారం సోమవారం చేశారు. ఈ సమావేశానికి డిస్ట్రిక్ట్ గవర్నర్ బుసిరెడ్డి శంకర్ రెడ్డి, అసిస్టెంట్ గవర్నర్ చెన్న లక్ష్మణ్ నూతన రోటరీ క్లబ్ ఆఫ్ చిట్యాల అధ్యక్షుడు గుండెబోయిన సైదులు, ప్రధాన కార్యదర్శిగా మారగొని రమేష్,కోశాధికారిగా ఎడ్ల శ్రీశైలం, ఉపాధ్యక్షులుగా కొత్తూరు రాము, గాలి యాదగిరి, అడ్మినిస్ట్రేషన్ గడ్డం సత్తిరెడ్డి ,ఎగ్జిక్యూటివ్ కమ్మంపాటి నరసింహ, ట్రైనర్ చిరబోయిన యాదయ్య, డైరెక్టర్ యూత్ సర్వీస్ కమ్మలపల్లి సత్యనారాయణ, డైరెక్టర్ కమ్యూనిటీ సభ్యులు మేకల బిక్షం, డైరెక్టర్ క్లబ్ సర్వీస్ నరేందర్ కుమార్, డైరెక్టర్ రోటరీ ఫౌండర్ షేక్ ఖాసిం , జంగిలి సైదులు కొత్తపల్లి నవీన్ , కడారి సత్యనారాయణ, వరకాంతం భాస్కర్ రెడ్డి,వంగాల సాయి, ఏనుగు రవీందర్ రెడ్డి ,పెందుర్తి శ్రీనివాస్, మధురగలతో ప్రమాణస్వీకారం చేశారు.. అనంతరం రోటరీ క్లబ్ చైర్మెన్ బుచ్చిరెడ్డి చిట్యాల యువకులకు క్రికెట్ కిట్‌ను అందజేశారు.

మోడీ కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలపై ఐక్య పోరాటాలు

- 9న కలెక్టరేట్ ధర్నా
- రాష్ట్ర ప్రభుత్వం జీపీ కార్మికుల సమ్మెను పరిష్కరించాలి

నవతెలంగాణ-చండూరు



బీజేపీ నాయకత్వంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజావ్యతిరేక విధానాలపై కేంద్ర కార్మిక సంఘాలు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ ఫెడరేషన్లు నిర్వహిస్తున్న దేశవ్యాప్త పోరాటం భాగంగా ఆగస్టు 9న జరిగే కలెక్టరేట్ ధర్నాను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఆ సంఘం మండల జనరల్ బాడీ సమావేశం స్థానిక మార్కెట్ యార్డులో మోగుదాల వెంకటేశం అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లను తెచ్చి కార్మిక వర్గాన్ని బానిసలుగా మార్చే కుట్ర చేస్తుందని విమర్శించారు. 75 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో ప్రజల రెక్కల కష్టంతో నిర్మితమైన ప్రభుత్వ రంగ సంస్థలను స్వదేశీ విదేశీ కార్పొరేట్ శక్తులకు అప్పనంగా ధారాదత్తం చేస్తుందని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల అమ్మడానికి తెచ్చిన నేషనల్ మానిటైజేషన్ పైప్ లైన్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులుబండ శ్రీశైలం మాట్లాడుతూ దేశంలో నిరుద్యోగం పేదరికం ఎన్నడూ లేనంతగా పెరిగిందని ధరలు ఆకాశాన్ని అందుతున్నాయని వీటిని అరికట్టాల్సిన ప్రభుత్వం సంక్షేమ పథకాలు ప్రజా పంపిణీ వ్యవస్థను, ఎన్ఆర్ఈజీఎస్ ను మరింత బలోపేతం చేయాల్సి కుండా నిర్వీర్యం చేస్తూ ఈ దేశ సంపదను కార్పొరేట్లకు అప్పజెప్పే పనిలో బిజీ అయిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి బొట్టు శివకుమార్, సీపీఐ(ఎం) చండూరు మండల కార్యదర్శి మోగుదాల వెంకటేశం, చండూరు సీఐటీయూ మండల కన్వీనర్ జెర్రిపోతుల ధనుంజయ గౌడ్, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల సైదులు, సిఐటియు నూతన కన్వినింగ్ సభ్యులుగా నల్లగంటి లింగస్వామి, పాశం లింగయ్య, పడేసబోయిన యాదగిరి, అహల్య, నాంపల్లి శంకర్, నాగర్జున వెంకటాచారి, పుష్పలత, పిట్టల వెంకన్న, గాలింక నరేష్, వెంకటేశం, కత్తుల సైదులు, కలమ్మ తదితరులు పాల్గొన్నారు.

సీఐటీయూ మండల కన్వీనర్‌గా ధనంజయ గౌడ్

సీఐటీయూ చండూరు మండల నూతన కన్వీనర్ గా జెర్రిపోతుల ధనంజయ గౌడ్‌ను ఆ సంఘం మండల జనరల్ బాడీ సమావేశంలో సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేస్తానన్నారు.

పెంచిన మెస్‌చార్జీలు అమలు చేయాలని ధర్నా

నవతెలంగాణ-మిర్యాలగూడ

సంక్షేమ హాస్టల్లో విద్యార్థులకు పెంచిన మెస్‌చార్జీలను వెంటనే అమలు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఆర్డీవో కార్యాలయాన్ని ముట్టడించి కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్ ఉన్న స్కాలర్‌షిప్స్, రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలన్నారు. గురుకులాలు, సంక్షేమ వసతిగృహాలకు సొంత భవనాలు నిర్మించాలని, వెంటనే గురుకుల విద్యార్థుల సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనాన్ని నిర్మాణం చేపట్టి ఆరేండ్లవుతున్నా నేటికీ పూర్తి కాకపోవడంతో పేద,మధ్యతరగతి విద్యార్థులకు చెట్లు కింద చదువులు దిక్కయ్యాయన్నారు. ముఖ్యమంత్రి సంక్షేమ వసతి గృహాలు గురుకులాలకు కస్తూర్బా గాంధీ బాలికల ,పాఠశాల విద్యార్థులకు మెస్‌చార్జీలు పెంచుతున్నామని పత్రిక ప్రకటన మాత్రమే ఇచ్చి విద్యార్థుల కడుపులు మాత్రం మాడుస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో మూడేండ్లుగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్స్, ఫీజురీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలన్నారు. రాష్ట్రంలో గత మూడేళ్ళుగా 5,177 కోట్లు రూపాయలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి కొర్రా సైదానాయక్, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు వదూద్,ముడావత్ జగన్‌నాయక్, ఆనంద్, దామరచర్ల, వేములపల్లి మండల కార్యదర్శులు వీరన్ననాయక్, సంపత్, అడవిదేవుల పల్లి మండల అధ్యక్షుడు శ్రవణ్, మిర్యాలగూడ మండల అధ్యక్షుడు మణి, తరుణ్, వినయ్, సమ్మద్, శ్రీకాంత్, దత్తు, సమీర్, మహేష్, చంటి, సూర్య సతీష్, వంశీ కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

దేవరకొండ: పెండింగ్‌లో ఉన్న విద్యార్థుల స్కాలర్‌షిప్స్, ఫీజురీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష ,కార్యదర్శులు రమావత్ లక్ష్మణ్‌నాయక్, బుడిగ వెంకటేష్ డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఆర్డీఓ కార్యాలయం ముందు ధర్నా చేశారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సంక్షేమ వసతి గృహాలు, గురుకులాలకు, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థులకు, మెస్ చార్జీలు పెంచుతున్నామని ప్రకటించి ఇచ్చిన హామీ అమలు చేయకుండా విద్యార్థుల కడుపులు మాడుస్తున్నారన్నారు. పంద్రాగస్టు కూడా పాత బట్టలతోనే విద్యార్థులు విద్యాసంస్థలకు ఎలా వెళ్ళాలని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు: కిరణ్, శ్రీకాంత్, రాజేష్,మల్లేశ్వరి మౌనిక,రోజా, శ్రీవాణి,మంజుల రాహుల్, శ్రవణ్,చందు తదితరులు పాల్గొన్నారు.



దేవరకొండలో...



మిర్యాలగూడలో...

ప్రభుత్వ భూములను కాపాడాలని వినతి

నవతెలంగాణ-మిర్యాలగూడ

మండలంలోని అలగడప శివారు 834 సర్వే నెంబర్‌లో ప్రభుత్వ భూములను కాపాడాలని ఎల్‌హెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ అనిల్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షులు ధనావత్ సిద్ధునాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ భూములను కబ్జాలకు పాల్పడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆ స్థలాలలో ప్రభుత్వ బోర్డులను ఏర్పాటుచేసి భూములను కాపాడాలని కోరారు. అలగడప సమీపంలో రైతు వేదిక ప్రక్కనే ప్రభుత్వ భూములన్ని ఆక్రమణకు గురి అవుతున్నాయని, ఈ ప్రభుత్వ భూములను మా లంబాడీ విద్యార్థులకు గురుకులాలకుగాని, ట్రైబల్ హాస్టల్స్‌లకు గానీ కేటాయించాలని కోరారు. అద్దె భవనాలలో మా విద్యార్థులు అవస్థలు పడుతున్నారని, సొంతభవనాలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌హెచ్‌పీఎఫ్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ చందునాయక్, పవన్‌నాయక్, డి. శినానాయక్, రమేష్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.



విద్యుత్ సమస్య పరిష్కారానికి కృషి చేస్తాం

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

కొండమల్లేపల్లి మండలపరిధిలోని అన్ని గ్రామాలలో నెలకొన్న విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఎంపీపీ దూదిపాల రేఖశ్రీధర్‌రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక ఎంపీపీ కార్యాలయం నందు వివిధ గ్రామాలకు చెందిన కొంతమంది ప్రజలు గ్రామాలలో విద్యుత్, మంచినీటి సమస్యలతో ఇబ్బందులు పడుతున్నామని వారి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా వారు సానుకూలంగా స్పందిస్తూ వీలైనంత తొందరలో విద్యుత్ అధికారులతో మాట్లాడి విద్యుత్ సమస్య, తాగునీటి సమస్య తలెత్తకుండా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. గ్రామాల్లో లోఓల్టేజీ, లూజు లైన్ల ఏర్పాటు, ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు, నూతల లైన్లు ఏర్పాటు వంటివి చేపడతామన్నారు. వాటికి సుమారు నాలుగు నుంచి ఐదు కోట్ల రూపాయలు అవసరం ఉంటుందన్నారు. గ్రామాల్లో ప్రజలకు సమస్య తలెత్తకుండా ఆదర్శ మండలం గా తీర్చిదిద్దుతానన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ఎంపీపీ కానర్ల వెంకటేశ్వర్లు, రాజునాయక్, ఉపసర్పంచ్ మంగ్యానాయక్, ఖదీర్, సేవ ,మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



సీఎం కేసీఆర్ పాలనలో మార్కెట్లు బలోపేతం

నవతెలంగాణ- నకిరేకల్

ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల పాలిట దేవుడని, కేసీఆర్ పాలనలో మార్కెట్లు బలోపేతమయ్యాయని స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని నిమ్మ మార్కెట్ లో రూ.3 కోట్లతో సీసీ రోడ్, కాంప్లెక్స్, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూబీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రైతు సంక్షేమం కోసం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. రైతులకు రైతు బంధు, రైతు బీమా, వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా చేసిన ఘనత సీఎం కెసిఆర్ కే దక్కిందన్నారు. ఇండిపెండెట్ గా పోటీ చేస్తామని చెప్పుకునే నాయకులు దమ్ముంటే పోటీ చేయాలన్నారు. అరాచాకాలు చేస్తే ప్రజలు ఆదరిస్తారా.. అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల ప్రదీప్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ పల్ రెడ్డి మహేందర్ రెడ్డి, జెడ్పిటిసి మాద ధనలక్ష్మి నగేష్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చల్ల కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ పోగుల నరసింహ, మునిసిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్, నాయకులు సోమయాదగిరి, నడికుడి వెంకటేశ్వర్లు, సామ శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

గ్రీవెన్స్‌లో పలు ఫిర్యాదులను పరిశీలించిన ఎస్పీ

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్



ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 25 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. వచ్చిన పిర్యాదులు భూ సమస్యలు, భార్య భర్తల మధ్య విభేదాలు, ఫైనాన్స్ సమస్యల పైన పిర్యాదులు రావడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా,నమ్మకం కలిగించాలని అన్నారు. ఎవరైనా చట్టవ్యతిరకమైన చర్యలు చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కటినంగా వ్యవహరించాలని ఆదేశించారు. బాధితుల ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

కలెక్టర్‌ను కలిసిన టీఎన్జీవోస్ నాయకులు

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్




కలెక్టర్ ఆర్వి. కర్ణన్ ను టీఎన్జీఓ ఎస్ నాయకులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా టీఎన్జీవోఎస్ యూనియన్ అధ్యక్షులు, జేఏసీ చైర్మన్ ఎం. శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ పాలనలో పూర్తిస్థాయిలో అంకితభావంతో పని చేస్తామని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి కాంచనపల్లి కిరణ్ కుమార్, ఉపాధ్యక్షులు సిహెచ్. నరసింహ చారి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులునాగిళ్ల మురళి, సహాధ్యక్షులు కే. దయాకర్ రావు, కోశాధికారి మేడి జయరావు, పట్టణ అధ్యక్షులు ఆకునూరి లక్ష్మయ్య,జిల్లా ఉపాధ్యక్షులు జె. శేఖర్ రెడ్డి, పాల్వాయి గామయ్య, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. రమ్య సుధా,బిక్షం, వాహిద్, ధీరావత్ సైదులు నాయక్, కమల, సోమేశ్వరి, సత్యనారాయణ, సిహెచ్. శ్రీనివాస్, కే. బాలకృష్ణ, ఎండి. షఫీ, గీతాంజలి, సతీష్, లింగయ్య, శంకర్ నాయక్, శ్రీనివాస్, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

వికలాంగుల కుటుంబాలకు అండగా బీఆర్‌వీఎస్

నవతెలంగాణ-సూర్యాపేట

వికలాంగుల కుటుంబాలకు బీఆర్‌వీఎస్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని రాష్ట్ర అధ్యక్షుడు నయీం అన్నారు.సోమవారం స్థానిక నాగమణి కుటుంబానికి ఆమె నివాసంలో 25 కేజీల బియ్యం అందజేసిన అనంతరం ఆయన మాట్లాడారు. జిల్లా మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు మేడిపల్లి నాగమణి అమ్మ మేడిపల్లి భద్రమ్మ ఇటీవలే మృతి చెందారని తెలిపారు. ఈ క్రమంలో జిల్లా కమిటీ సభ్యులు కలిసి 25 కేజీల బియ్యం, నిత్యావసర సరుకులను వారి కుటుంబానికి అందజేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఏలే జానయ్య, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వల్లపు లింగయ్య, శ్రీనివాస్ చారి, జిల్లా ఉపాధ్యక్షుడు ఫరీద్ బాబా ,సభ్యులు అధిమళ్ల ప్రభు కుమార్, రామ్‌కుమార్, సాగర్‌నాయక్, కుర్రి నాగయ్య తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ

సూర్యాపేట

3

మంగళవారం 08 ఆగస్టు 2023

తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండల పరిధిలోని దుపహడ్ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో సోమవారం ప్రపంచ తల్లిపాల వారోత్సవాలలో భాగంగా తల్లిపాల ప్రాముఖ్యతపై సోమవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సర్పంచ్ బిట్టు నాగేశ్వరరావుమాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు ఎంతో శ్రేయస్కరమనిన్నారు.గడ్డిపల్లి కెవికెలో వ్యవసాయ శిక్షణ పొందుతున్న అగ్రికల్చర్ విద్యార్థులు తల్లిపాల ప్రాముఖ్యతను మరియు బిడ్డ ఎదుగుదలలో తల్లి పాల యొక్క పాత్రను చార్ట్‌ల ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ లీలమ్మ ఆశా శారద, బాలింతలు, అగ్రికల్చర్ విద్యార్థినులు మనోగ్న, శ్వేత, భాగ్యశ్రీ, శార్వాణి, పుష్ప, దివ్య, శివాని, వైష్ణవి, దీపిక, తదితరులు పాల్గొన్నారు.



పగిడిమర్రి రాజు ఆశయ సాధనకు కృషి చేయాలి

నవతెలంగాణ-అర్వపల్లి

ప్రజానాట్యమండలి సీనియర్ నాయకులు పగిడిమర్రి రాజు ఆశయ సాధనకై సాధనకై ప్రతిఒక్కరూ కృషి చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుమట్టిపల్లి సైదులు కోరారు.సోమవారం జాజిరెడ్డిగూడెం గ్రామంలో జరిగిన పగిడిమర్రి రాజు సంతాపసభకు ముఖ్యఅతిథిగా ఆయన హాజరై ఆయన మాట్లాడారు.ఉమ్మడి నల్గొండ జిల్లాలో ప్రజానాట్యమండలి కళాకారుడుగా పనిచేసే అనేకమంది కళాకారులను తయారు చేయడంలో పగిడిమర్రి రాజు చేసిన కృషి మరవలేదన్నారు.జాజిరెడ్డిగూడెం గ్రామంలో పార్టీ బలోపేతంకోసం రాజు చేసిన కృషి మరువలేని కొనియాడారు. జాజిరెడ్డిగూడెం గ్రామంలో సాయుధ తెలంగాణ పోరాటంలో అశువులు బాసిన అమరవీలైన పగిడిమర్రి జాను, జోగు వీరమల్లు, అనిరెడ్డి రామిరెడ్డి, గాలి హనుమంతు వారసత్వాన్ని పుణికిపుచ్చుకొని, సిగ కాటయ్య కొమ్ము గోపాల్ అడుగు జాడల్లో నడుస్తూ గ్రామంలో పార్టీ బలోపేతానికి కృషి చేశారన్నారు.అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులుపులుసు సత్యం,మండల కమిటీ సభ్యులు వజ్జె వినయ్‌యాదవ్, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులుదేవరకొండ యాదగిరి, వ్యవసాయకార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శికడెంకుమార్, ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు పడిశాల వీరయ్య, తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలి

నవతెలంగాణ-సూర్యాపేట

అంబేద్కర్ చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి అన్నారు. బాలెంల గ్రామంలోని కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటు చేయనున్న అంబేద్కర్ విగ్రహానికి తన సోదరుడు శ్రీధర్‌రెడ్డి సహకారంతో రూ.50 వేల ఆర్థికసాయాన్ని సోమవారం స్థానిక తన నివాసంలో గ్రామస్తులకు అందజేసి మాట్లాడారు.భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చూపిన మార్గం మానవాళికి ఆదర్శనీయమన్నారు. అంబేద్కర్ ఏ ఒక్క సామాజిక వర్గానికి చెందిన వాడు కాదని భారత దేశ ఐక్యతకు చిహ్నమని తెలిపారు.అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ఆయన కోరికలను తీర్చేలా కాంగ్రెస్ పాలన ఉంటుందన్నారు.

తెలంగాణ సాధన పోరాటంలో గద్దర్ పాత్ర అసామాన్యమైనది

తెలంగాణ సాధన పోరాటంలో గద్దరన్న పాత్ర అసామాన్యమైనదని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్ ఒడ్డి అన్నారు. సోమవారం స్థానిక తన నివాసంలో జరిగిన కార్యక్రమంలో గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం ఆయన మాట్లాడారు.ఒక శకం ముగిసిందని ఒక వీరుడు అస్తమించిండని ఆవేదన వ్యక్తంచేశారు.ప్రజా గాయకుడు గద్దరన్న ఆకస్మిక మరణం తీవ్రంగా కలిచివేసిందన్నారు. గొంగడి భుజాన వేసి, కాలికి గజ్జ కట్టి, చేతిలో కర్ర పట్టుకొని పాట పాడుతుంటే, ఆడుతుంటే రగిలిన చైతన్య జ్వాలలు తరతరాలకు స్ఫూర్తిదాయకం అన్నారు.అయన మరణం పూడ్చలేని లోటన్నారు.ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు, బంధు మిత్రులకు, అభిమానులకు ఆయన సంతాపం తెలిపారు.



షీ టీమ్స్, సైబర్ నేరాలపై అవగాహనా సదస్సు

నవతెలంగాణ-తిరుమలగిరి

సూర్యాపేట ఎస్పీ రాజేంద్రప్రసాద్ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ మేక నాగేశ్వరరావు, షీ టీమ్స్ ఇన్‌చార్జి, సూర్యాపేట డీఎస్పీ పరికే నాగభూషణం ఆధ్వర్యంలో తొండ తిరుమలగిరి పోలీస్ స్టేషన్ ఎస్ఐ వై. ప్రసాద్ అనంతారం గ్రామంలోని తెలంగాణ మోడల్ స్కూల్, కళాశాలలో షీ టీమ్స్, సైబర్ నేరాల పైన అవగాహనా కార్యక్రమం నిర్వహించారు.మహిళలు, పిల్లల భద్రత గురించి, పోలీస్ కళాబృందం ద్వారా అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.పోలీస్ కళాబృందం చేత షీ టీమ్స్, మహిళల భద్రత రక్షణ,100 డైల్ గురించి, సోషల్ మీడియా, ఓటిపి ఫ్రాడ్స్, సైబర్ నేరాల గురించి, భరోసా సెంటర్ గురించి,టోల్ ఫ్రీ నెంబర్ 1930 గురించి,సెల్ ఫోన్ వలన కలిగే అనర్థాల గురించి, విద్యార్థులు చెడు వ్యసనాల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ఆటాపాటల ద్వారా కళాశాల విద్యార్థినులకు అవగామన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట షీ టీం ఏఎస్సై పాండునాయక్, సభ్యులు హెడ్ కానిస్టేబుల్ ఎల్లారెడ్డి, భరోసా సెంటర్ నుంచి కిరణ్మయి,మౌనిక, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ వేముల బాలరాజు, పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ వెంకన్న, కానిస్టేబుల్ సైదులు,శ్రీనివాస్,ప్రసాద్,కళాబృందం ఇన్‌చార్జి ఎల్లయ్య, గోపయ్య, నాగార్జున,కృష్ణ పాల్గొన్నారు.



అక్షర అభ్యాసం విద్యకు తొలిమెట్టు

పెన్‌పహాడ్:అక్షర అభ్యాసం విద్య నేర్చుకోవడానికి తొలిమెట్టని జెడ్పీటీసీ మామిడి అనితఅంజయ్య అన్నారు.మండలపరిధిలోని అనంతారం గ్రామంలోని అంగన్వాడీ పాఠశాలలో సోమవారం సామూహిక అక్షర అభ్యాసం, అన్నప్రాసనను సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బైరెడ్డి శ్రీనివాసరెడ్డి. ఎంపీటీసీ మామిడి రేవతి పరంధాములు, వార్డుసభ్యులు జినకల నాగార్జున, పంచాయతీ కార్యదర్శి జీడిమెట్ల రాజేష్, అంగన్వాడి సూపర్వైజర్ వెంకటమ్మ, అంగన్వాడి టీచర్లు షేక్ జానీబేగం, మామిడి వసంత, మామిడి మంగమ్మ, ఆయాలు దుర్గమ్మ, శైలజ, రేణుక, ఏఎన్ఎం జానమ్మ, ఆశాలు సబిత,లక్ష్మి, జానిభేగం, ఫీల్డ్ అసిస్టెంట్ షేక్‌భేగం పాల్గొన్నారు.

రాహుల్‌గాంధీ ఎంపీ గా పునరుద్ధరణ పట్ల హర్షం

నవతెలంగాణ-నూతనకల్

కొన్ని నెలల కింద రాహుల్‌గాంధీ ఎంపీ సభ్యత గుర్తింపు పోగా ఇవాళ తమిళనాడు కోర్టు ఇచ్చిన తీర్పులో భాగంగా మళ్లీ ఎంపీగా పునరుద్ధరణ చేసినందుకు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు సోమవారం మండలకేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. రాహుల్‌గాంధీకి అనుకూల తీర్పు వచ్చి మళ్లీ ఎంపీగా పునరుద్ధరింపబడిన హర్షనీయమని న్యాయం ఎప్పటికీ గెలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్లెం కృష్ణారెడ్డి మద్దిరాల కాంగ్రెస్ అధ్యక్షుడు అవిలమల్లు, జటంగి గణేష్‌యాదవ్, సామ ఉపేందర్‌రెడ్డి, దేవరకొండ సాయి పాల్గొన్నారు.

వరదలో పంటనష్టపోయిన రైతులను ఆదుకుంటాం



నవతెలంగాణ-మోతె

ఇటీవల కురిసిన వర్షానికి పంట నష్టపోయిన అన్నదాతను ఆదుకుంటామని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ హామీ ఇచ్చారు సోమవారం మండల పరిధిలోని ఉర్లుగొండ, నర్సింహాపురం, తుమ్మగూడెం గ్రామాల్లో వరదలకు నష్టపోయిన పంట పొలాలను అధికారులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించి మాట్లాడారు.బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులను ఆదుకుంటుందని ఏమాత్రం అధైర్య పడవద్దని ఓదార్చారు వెంటనే అధికారులు పంట నష్టపోయారని అంచనా వేయాలని ఆదేశించారు ఏకకాలంలో 19 వేల కోట్ల రూపాయలు రైతు రుణమాఫీ చేసిన ఘనత సీఎం కెసిఆర్ కె దక్కిందన్నారు వరదల వలన పంట నష్టపోయిన రైతులకు తప్పకుండా నష్టపరిహారం అందిస్తామని రైతులకు భరోసా కల్పించారు పకృతి వైపరీత్యాల వలన రైతులను నష్టపోకుండా ప్రభుత్వం చర్య తీసుకుంటుంది అన్నారు వరదముప్పునకు గురైన ప్రాంతాల రైతన్న సమస్యలు ప్రభుత్వంతో మాట్లాడి ప్రత్యేక ప్యాకేజీ ఇప్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు సాధ్యమైనంత వరకు త్వరలో అధికారులు పంట నష్ట పరిహారం అంచనవేసి పంపించాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ జిల్లా అధికారి రామారావు, తహసీల్దార్ ప్రకాశ్‌రావు, వ్యవసాయ అధికారులు విద్యాశాఖ అధికారులు, మండల పరిషత్ అధికారులు,మాజీ ఎంపీపీ ఆరే లింగారెడ్డి,బీఆర్ఎస్ నాయకులు శీలం సైదులు, ఎంపీటీసీ మద్ది మధుసూదన్‌రెడ్డి, నాయకులు ఎస్.మధు, పి.నగేష్, కొత్తపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

లారీని దొంగలించిన వ్యక్తులు అరెస్టు

నవతెలంగాణ-కోదాడరూరల్

లారీని దొంగలించిన ముగ్గురు వ్యక్తులు అరెస్టయిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది.పట్టణంలోని టౌన్ సీఐ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో డీఎస్పీ ప్రకాష్ వివరాలను వెల్లడించారు.ఈనెల 5వ తేదీన గుర్తుతెలియని దొంగలు పట్టణంలోని లారీ ఆఫీసు సమీపంలో నిలిపిన టీఎస్ 29 టీ 9399 గల లారీని దొంగలించక పోయారని దాని విలువ సుమారు 22 లక్షల రూపాయలు ఉంటుందని లారీ యజమాని అయిన పొందూరు రవీందర్‌రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు టౌన్‌పోలీసులు దర్యాప్తు చేపట్టారు. సోమవారం పట్టణ శివారులో డాక్టర్ హెచ్ ఆర్ పాఠశాలకు వెళ్లే రోడ్డులో నిర్మానుష్య ప్రదేశంలో ఒక లారీ ఉందన్న విశ్వసనీయ సమాచారం మేరకు పట్టణ ఇన్‌స్పెక్టర్ టి.రాము సిబ్బందితో కలిసి వెళ్లి సూర్యాపేటకు చెందిన దొంతగాని సాయికుమార్, కోదాడకు చెందిన కంచుకోముల సంతోష్, కంచుకొమ్ముల సాయికిరణ్ ముగ్గురు నేరస్తులను దొంగలించబడిన లారీతో సహా పట్టుబడి చేశారు. వారిని విచారించగా ముగ్గురు నేరస్తులు లారీని దొంగలించి టైర్లు విడదీసి అమ్ముకోవడానికి దొంగతనానికి పాల్పడినట్లుగా, తమ విలాసాల కోసమే ఈ దొంగతనం చేసినట్లుగా ఒప్పుకోవడంతో లారీని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి నేరస్తులను కోర్టులో హాజరు పరిచారు అని తెలిపారు. కేసు పరిశోధనలో కీలకంగా వ్యవహరించిన టౌన్ సిఐ రాము, ఐడీ పార్టీ సిబ్బంది సతీష్ ఎల్లారెడ్డి డీఎస్పీ ప్రకాష్ అభినందించారు.

అమ్మ మాట కోసం ఎస్సై ఉద్యోగం సాధించా

- తల్లి మాటతో కార్యదర్శి ఉద్యోగం కాదని ఎస్సై ఉద్యోగం సాధించిన బాల్తు అజయ్‌భార్గవ్

నవతెలంగాణ-కోదాడరూరల్



తన తల్లి ఎస్సై కావాలని అన్నమాట కోసం అహర్నిశలు ఏడాదిన్నర కష్టపడి బాపుజి గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యి కార్యదర్శి ఉద్యోగం కాదని తన తల్లి అన్న మాట కోసం అహర్నిశలు కష్టపడి చదివి ఎస్సై సివిల్ ఉద్యోగం సాధించాడు.వివరాల్లోకి వెళ్లితే...గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామానికి చెందిన బాల్తు గురవయ్య, స్వరూప దంపతులకు ఇద్దరు కుమారులు.కాగా గురవయ్య ప్రయివేట్‌కళాశాలలో లెక్చరర్‌గా ఉద్యోగం చేస్తూ జీవనం సాగించేవాడు. వీరికి ఇద్దరు కుమారులు ఉన్నారు.కొన్నేండ్లుగా అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న క్రమంలో ఇద్దరు కుమారులలో చిన్నవాడు ఏఈ ఎలక్ట్రికల్ ఇంజనీర్‌గా ప్రభుత్వ ఉద్యోగం సాధించాడు. పెద్దకొడుకు బాల్తు అజయ్ భార్గవ్ కార్యదర్శిగా ఉద్యోగం సాధించాడు.కాగా తన తల్లి కోరిక తను ఎస్ఐగా చూడాలని ఉందనడంతో అప్పటినుండి తన ఉద్యోగం రీత్యా కోదాడ పట్టణంలో ఉంటూ మునగాల మండలం జగన్నాథపురం గ్రామంలో కార్యదర్శిగా విధులు నిర్వహిస్తూ... ఉదయం సాయంత్రం వేళల్లో పట్టణంలోని బాపూజీ గ్రంథాలయంలో ఎస్సై పరీక్షకు ప్రిపేరవుతూ ఆదివారం సాయంత్రం ప్రభుత్వం ప్రకటించిన ఎస్సై ఫలితాలలో సివిల్ ఎస్సై ఉద్యోగం సాధించాడు.తన తల్లి కన్న కలను సాకారం చేశాడు.దీనికి తోడు భార్య అశ్వని తోడుగా ఉండి భర్తకు సహకరించింది. విషయం తెలుసుకున్న గ్రంథాలయ చైర్మెన్ రహీం అజయ్ భార్గవ్‌ను అభినందించారు.అజయ్ భార్గవ్‌ను సోమవారం సన్మానించారు. ఈ సందర్భంగా అజయ్‌భార్గవ్ మాట్లాడుతూ తానెక్కిన మెట్టును, కన్నతల్లిని ఎప్పుడూ మరువనన్నారు.బాపూజీ గ్రంథాలయం తను ఉద్యోగం సాధించడానికి ఎంతగానో సహకరించిన దేవాలయం అన్నాడు. ముఖ్యంగా గ్రంథాలయ చైర్మెన్ రహీం ఎంతగానో సహకరించాడని తెలిపారు.గ్రంథాలయ చైర్మన్ రహీం మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అజయ్ భార్గవ్ ను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ ప్రభుత్వ ఉద్యోగం సాధించాలని కోరారు. అనంతరం అజయ్ భార్గవ్ ,అశ్విని దంపతులను శాలువా, పూలమాలలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ లైబ్రేరియన్ వెంకట్, తిరుమలగిరి రాధాకృష్ణ, గాదంశెట్టి శ్రీనివాస్, బత్తులఉపేందర్, యాదా సుధాకర్,పందిరి సత్యనారాయణ,రమేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం

నవతెలంగాణ-తిరుమలగిరి



తిరుమలగిరి మండల కేంద్రం లో జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని చేనేత కళాకారుల అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వివిధ గ్రామాల నుండి చేనేత కళాకారులు,సామాజిక ఉద్యమ నాయకులు,మండల ,జిల్లా,స్థాయి పద్మశాలి సంఘ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా చేనేత సంఘం సమన్వయకర్త వంగరి బ్రహ్మం మాట్లాడుతూ జాతీయ చేనేత దినోత్సవం ఆవిర్భావం గురించి వివరించారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పలు సంక్షేమ పథకాలు రూపొందించి కార్మికులను ఆదుకోవాలని కోరారు.కార్మికులకు అంత్యోదయ కార్డులు,చేనేత భీమా వయస్సు 75 ఏండ్ల పెంపు,ఆరోగ్య భద్రత కార్డులు,వర్క్ షెడ్స్,చేనేత వస్త్రాలపై ఎటువంటి జిఎస్టి లేకుండా అమలు, నూలు అద్దకం రసాయనాలు ధరల తగ్గింపు, మగ్గాల ఆధునీకరణ , యార్న్ కొనుగోలు కొరకు పెట్టుబడి సాయం,చేనేత సంఘాల వద్ద పేరుకుపోయిన వస్త్రాల కొనుగోలు వంటి కనీస న్యాయమైన అంశాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.అనంతరం ముఖ్య అతిథులుగా హాజరైన సామాజిక తెలంగాణ మహాసభ రాష్ట్ర కన్వీనర్ కొత్తగట్టు మల్లయ్య, సీనియర్ పద్మశాలి సంఘం నాయకులు మహేశ్వరం జయచందర్, చింతకింది సోమ నారాయణ,దుస్సా రామ్మూర్తి ప్రసగంచారు. తిరుమలగిరి పట్టణ పద్మశాలి సంఘ అధ్యక్షులు గంజి ప్రవీణ్ ,మాలిపురం పద్మశాలి సంఘ అధ్యక్షులు మద్దూరి వెంకన్న, పద్మశాలి సంఘ నాయకులు ఎల్లే మల్లయ్య, దుస్సా సోమయ్య,చేనేత నాయకులు వంగరి సోమకృష్ణ,మద్దూరి శేకర్,అమృతం రాజు,మద్దూరి ఉమేష్,మద్దూరి వెంకన్న, జయరాములు, మద్దూరివెంకటయ్య, మద్దూరి కృష్ణమూర్తి, మూడ నాగరాజు,కోట రాములు,వెంగలి కల్యాణి,వంగరి సోమయ్య, దుస్సా సత్యనారాయణ, దుస్సా వేణు,గుండు కిరణ్ ,సుంకి వెంకన్న,వీరాస్వామి.తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎంతో కాలంగా చేనేత మగ్గంపై ఆధారపడి జీవిస్తున్న కళాకారులను శాలువాలతో ఘనంగా సన్మానించారు.

మ్యూజియం షెడ్ నిర్మాణానికి ప్రభుత్వ భూమి అప్పగింత



నవతెలంగాణ-నాగారం

మండలపరిధిలోని ఫణిగిరి గ్రామంలో ఉన్న బుద్ధిష్ట మ్యూజియం ప్యానల్స్ ప్రదర్శనకు బుద్ధుని గుట్ట కింద ఉన్న ప్రభుత్వ భూమి సర్వేనెంబర్ 658లో 30 గుంటల విస్తీర్ణం గల భూమిని పురావస్తు శాఖ డిప్యూటీ డైరెక్టర్ రాములునాయక్‌కు తహసీల్దార్ బ్రహ్మయ్య సోమవారం అప్పగించారు ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ప్రస్తుతం మ్యూజియం ఉన్న భవనం శిథిలావస్థలో ఉండడంతో తాత్కాలిక భవన నిర్మాణం కోసం ప్రభుత్వభూమిని ఇవ్వాలని పురావస్తు శాఖ సంప్రదించిందని, మ్యూజియం మన మండలంలో ఉన్నట్లయితే ఇక్కడి ప్రజలకు యువతకు ఉపాధి కలుగుతుందనే ఉద్దేశంతో 30 గుంటల ప్రభుత్వ భూమిని పురావస్తు శాఖకు అప్పగించామన్నారు. ఈ భూమిలో మ్యూజియంకు తాత్కాలిక షెడ్ నిర్మాణం ఏర్పాటు చేసి భవిష్యత్‌లో అందమైన వాతావరణంలో అద్భుతంగా మ్యూజియంకు పక్కా భవనాన్ని నిర్మిస్తామన్నారు. అనంతరం పురావస్తు శాఖ డిప్యూటీ డైరెక్టర్ రామునాయక్ తహసీల్దార్ బ్రహ్మయ్యతో కలిసి తాత్కాలిక నిర్మాణపనులకు భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పురావస్తు శాఖ డిప్యూటీ అసిస్టెంట్ డైరెక్టర్ బుజ్జి,పంచాయతీరాజ్ డీఈ కొండయ్య,ఆర్ఐ లక్ష్మీనారాయణ, పంచాయతీరాజ్ ఏఈ రవి, సర్వేయర్ సాయి తదితరులు పాల్గొన్నారు.

ఎస్సైగా మెరిసిన ఆణిముత్యాలు







నవతెలంగాణ-చింతలపాలెం

మండలకేంద్రానికి చెందిన గంగిరెడ్డి విజయ భాస్కర్‌రెడ్డి, ఎర్రకుంటతండాకు చెందిన వాంకుడోతు నాగేశ్వర్‌రావు ఆదివారం విడుదల చేసిన ఎస్సై ఫలితాల్లో ఎంపికై ఆణిముత్యాలుగా మెరిశారు. పేద కుటుంబం నుండి వచ్చిన వారు ఎస్సైగా ఎంపిక కావడంతో వారి కుటుంబసభ్యులు, స్నేహితులు అభినందనలు తెలిపారు.

హుజూర్‌నగర్:పట్టణంలోని ఎన్‌జీఓ కాలనీలో నివాసం ఉంటున్న పశ్య సుబ్బరామిరెడ్డి ఎస్సై పోస్ట్‌కు ఎంపికయ్యాడు.ఈయన సొంత గ్రామం గరిడేపల్లి మండలం అబ్బిరెడ్డిగూడెం కాగా హుజూర్‌నగర్‌లో నివాసం ఉంటున్నారు.ఓపెన్‌లో 14 పోస్టులు ఉండగా టాప్ టెన్‌లో ఉండి సివిల్ సర్వీసుకు ప్రిపేర్ కావాలని ఆలోచనతో ఫైర్ ఎస్సైగా ఆప్షన్ పెట్టుకున్నట్లు తెలిపారు. ఈయన తండ్రి పాశ్య సత్యనారాయణరెడ్డి మిట్స్ ఇంజనీరింగ్ కాలేజీలో పనిచేస్తున్నాడు.తల్లి నిర్మల గృహనిగా ఉంటుంది.ఎస్సైగా ఎంపికైన సుబ్బరామిరెడ్డిని మిత్రులు,బంధువులు అభినందించారు.



కటికం రఘునాథంకు నివాళులు

పెన్‌పహాడ్:మండలపరిధిలోని పొట్లపహాడ్ గ్రామంలో బీజేపీ సీనియర్ నాయకులు కటికం రఘునాథం అనారోగ్యం కారణంగా మృతి చెందారు.ఆయన మృతదేహానికి ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సలిగంటి వీరేంద్ర పూలమాలలేసి నివాళులర్పించారు.కుటుంబసభ్యులను పరామర్శించారు.నివాళులర్పించిన వారిలో పార్టీ మండలఅధ్యక్షులు పోకల రాములు, మండల ప్రధానకార్యదర్శి చెన్ను రమణారెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి పలస మల్సూర్‌గౌడ్, మండల నాయకులు మేకపోతులసుందర్, గ్రామశాఖ అధ్యక్షులు జానీబాబు, జిల్లా నాయకులు బోర రమేష్‌యాదవ్, హరికృష్ణ, అసెంబ్లీ ఫుల్ టైమర్ సుభాష్ ఉన్నారు.



వరదబాధితులకు ఆర్థికసహాయమందించాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్

వరద బాధితులకు ఆర్థికసహాయం అందజేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ కోరారు.సోమవారం ఆయన మాట్లాడుతూ హుజూర్‌నగర్ మండలంలోని అమరవరం గ్రామంలో ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా కురిసిన వర్షాల వరదల మూలంగా అనేక జిల్లాలో వ్యవసాయ పంటలతో పాటు సర్వం కోల్పోయారన్నారు.వారిని ఆదుకునేందుకు ఆ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మండలంలోని అమరవరం గ్రామంలోని గ్రామ శాఖ ఆధ్వర్యంలో విరాళాలను సేకరిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి షేక్‌ఖాశీం, రైతుసంఘం నాయకులు షేక్‌సైదా, డీవైఎఫ్ఐ నాయకులు జిట్టబోయినఅరవింద, బుద్ధి, బాలసైదులు, సామల కృష్ణారెడ్డి, మహేష్, అనిమిరెడ్డి సిద్ధం, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



డీడీలు కట్టిన వారికి వెంటనే గొర్రెలను పంపిణీ చేయాలి

- జీఎంపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వీరబోయిన రవియాదవ్

నవతెలంగాణ-సూర్యాపేట

డీడీలు కట్టిన గొర్రెల కాపరులకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే గొర్రెలను పంపిణీ చేయాలని గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వీరబోయిన రవి యాదవ్ డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక పశు సంవర్థక శాఖ జిల్లా కార్యాలయం ఎదుట నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.రెండో విడత గొర్రెల పంపిణీ పథకంలో భాగంగా యాదవులు అప్పులు తెచ్చి మరి డీడీలు తీసి 4 నెలలు దాటిన గొర్రెలను పంపిణీ చేయకపోవడం దారుణమన్నారు.మరో రెండు నెలలో ఎన్నికల కోడ్ వస్తే గొర్రెల పంపిణీ జరగకపోవచ్చన్న ఆందోళనలో యాదవులు ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఎలక్షన్ కోడ్ వచ్చే లోపే గొర్రెల పంపిణీ పథకం వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. యాదవులు గొర్రెల కొనుగోలు కోసం పరాయి రాష్ట్రాల్లో 10 నుంచి 15 రోజులపాటు పడరాని పాట్లు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరోగ్యవంతమైన గొర్రెలు దొరక్క ఇక్కడ వాతావరణానికి గొర్రెలు ఇమడక గొర్రెలు మృతి చెంది తీవ్రంగా నష్టపోతున్నామని గొర్ల కాపర్లు చెబుతున్న మాటలు పరిశీలించాలని కోరారు. గొర్రెల పంపిణీ పథకంలో నగదు బదిలీ తో నేరుగా గొర్రెల కాపరుల లబ్దిదారుల ఖాతాలకు నగదును జమ చేయాలని పేర్కొన్నారు.అనంతరం ఏడీ వెంకన్నకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్యయాదవ్, పట్టణ అధ్యక్షుడు కంచు గట్ల శ్రీనివాస్‌యాదవ్, పట్టణ ప్రధాన కార్యదర్శి గోపనబోయిన రవియాదవ్, జక్కుల శంకర్, కంచు గట్ల ఎల్లయ్య, చింతల పద్మ, మేడబోయిన నరేష్, గౌని లింగయ్య కుర్ర జానయ్య, సైదులు ,వర్రీ లింగయ్య, లక్ష్మీ, సత్తయ్య, శివ,వల్లాల నరేష్ పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి బియ్యం అందజేత

నవతెలంగాణ-నూతనకల్

ఇటీవల మండల పరిధిలోని తాళ్ల సింగారం గ్రామానికి చెందిన కూనుకుంట్ల లింగయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. సోమవారం తుంగతుర్తి శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ ఆదేశాల అనుసారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన జడ్పిటిసి కందాల దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో సర్పంచ్ చూడి లింగారెడ్డి 50కేజీల బియ్యం టిఆర్ఎస్ మండల సీనియర్ నాయకులు పన్నాల సైదిరెడ్డి ఐదు వేల రూపాయలు, ఆర్థిక సహాయం ఆ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తాడూరి సైదులుగౌడ్ 25 కేజీల బియ్యం అందజేశారు ఈ కార్యక్రమంలో బి అర్ ఎస్ నాయకులు ఉప సర్పంచ్ మరికంటి పరమేష్ గండ మల్ల కీర్తి జటంగి వెంకన్న మరికంటి సైదులు వల్ల భాస్కర్ వెంకన్న చిరంజీవి వీరస్వామి సైదులు సుధాకర్ లచ్చయ్య భాస్కర్ తలు పాల్గొన్నారు.



ప్రజారంజక పాలనను అందిస్తున్న మంత్రికి అండగా నిలవాలి

నవతెలంగాణ-సూర్యాపేట

ప్రజా రంజక పాలన అందిస్తున్న విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డికి రానున్న ఎన్నికల్లో ప్రజలు అండగా నిలవాలని బీఆర్ఎస్ జిల్లా నాయకులు, చెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు గండూరి కృపాకర్ అన్నారు.తన ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 365 రోజుల అల్పాహార వితరణ కార్యక్రమంలో భాగంగా ఓరుగంటి సోమన్న పుట్టినరోజు సందర్భంగా సోమవారం స్థానిక కొత్త బస్టాండ్ సమీపంలో ప్రజలకు అల్పాహారాన్ని పంపిణీ చేశారు.అనంతరం ప్రజా యుద్ధనౌక ప్రజా గాయకుడు గద్దర్ మరణం పట్ల ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో గద్దర్ పోషించిన పాత్రను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రాచకొండ శ్రీనివాస్, సురక్ష క్లబ్ అధ్యక్షురాలు రమాదేవి, నామ వేణు, జూలకంటి నాగరాజు, తేలుకుంట్ల వెంకన్న, చంద్రమౌళి, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాయుద్ధనౌక గద్దర్‌కు ఘననివాళి

నవతెలంగాణ-తుంగతుర్తి



మండలకేంద్రంలోని జూనియర్ సివిల్‌కోర్టు ఆవరణలోని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రజాయుద్ధనౌక, ప్రజా గాయకుడు, తెలంగాణ ఉద్యమకారులు గద్దర్ మరణం పట్ల సంతాపం తెలిపి సోమవారం ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు కుమారస్వామి,న్యాయవాదులు చంద్రమౌళి, ప్రతాప్, పూల్‌సింగ్, నాగరాజు పాల్గొన్నారు.

మఠంపల్లి:ప్రజాగాయకుడు గద్దర్ మృతికి సంతాపంగా సోమవారం రాత్రి కొవ్వొత్తులతో ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మాలోతు బాలునాయక్, తెలంగాణ జన సమితి మండల అధ్యక్షుడు ఎస్.భిక్షంనాయక్, సీపీఐఎంఎల్ న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి మాలోతుచందర్‌రావు, త్రివేణి,సుజాత,శైలజ, హైమావతి, నవ్య, మేఘన,నందిని, అఖిల, పూజ, మౌనిక, నవ్య శ్రీ, భువనేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
యాదాద్రిభువనగిరి
4
మంగళవారం 08 ఆగస్టు 2023

ఈవీఎంలపై అవగాహన

నవతెలంగాణ- సంస్థాన్‌నారాయణపురం
ఓటు హక్కును సక్రమంగా వినియోగించుకునేందుకు ఈవీఎంలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఏపీఎం జి.యాదయ్య కోరారు. సోమవారం మండల కేంద్రంలో ఏపీఎం మిషన్లపై ఓటర్లకు అవగాహన కల్పించారు. ఓటర్లు వేసిన గుర్తుపైన ఓటు పడుతుందా లేదా అనే విషయంపై ఓటర్లకు అవగాహన కల్పించారు.ఈవీఎం మిషనులపై ఎట్లాంటి అపోహలు పెట్టుకోవద్దన్నారు. ఓటర్లకు మాక్ పోలింగ్ నిర్వహించి అనుమానాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నరేష్, విబికే గాలయ్య తదితరులు ఉన్నారు.

విద్యుద్ఘాతంతో గేదె మృతి

నవతెలంగాణ- భువనగిరిరూరల్
ప్రమాదవశాత్తు విద్యుద్ఘాతంతో గేదె మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని ముస్త్యాలపల్లి గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. స్థానికులు బాధితులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన బిజ్జిని అశోక్ రోజువారి కార్యక్రమంలో భాగంగా తన గేదెలు మేపుతుండగా ప్రమాదవశాత్తు పాడి గేదెకు ఎస్సీ కాలనీకి వెళ్లే విద్యుత్ ట్రాన్స్‌పార్మర్ ప్రమాదకరమైన ఎర్త్ వైర్ తాకడంతో విద్యుద్ఘాతానికి గురై మృతిచెందింది. గేదె విలువ రూ.లక్షా ఇరవై వేల విలువగల గేదె మృతి చెందడంతో బాధితుడు న్యాయం చేయాలని కోరుతున్నారు. విద్యుత్ శాఖ నిర్లక్ష్యంపై పూర్తి విచారణ చేసి న్యాయం చేయాలని కోరారు.

ప్రజావాణి సమస్యలను పరిష్కరించాలి

- కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి



నవతెలంగాణ- భువనగిరిరూరల్
ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన 15 దరఖాస్తులను స్వీకరించారు. భువనగిరి మండలంలోని హనుమాపురం గ్రామంలో మన్యాల రాములమ్మ ఇంటికి సంబంధించి 290 గజాలకు గాను 250 మాత్రమే గ్రామపంచాయతీ రికార్డులో నమోదైందని, 40 గజాల రికార్డులు సమర్పించాలని, జిల్లాలో రేషన్ షాపుల ద్వారా నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలని కోరుతూ జిల్లా మాజీ వక్ఫ్ బోర్డ్ సభ్యులు షరీఫ్ కోరారు. గోధుమలు, పంచదారతో పాటు నిత్యావసరాలను పంపిణీ చేయాలని కోరారు. పోచంపల్లి మండలం పెద్ద రావులపల్లి గ్రామానికి చెందిన మోహన్ రెడ్డి 3గుంటలకు పాస్‌బుక్కులు అందించాలని, భువనగిరి జిల్లా కేంద్రానికి చెందిన బొడిగ శ్రీకాంత్ తన కూతురు మాటలు రావడంలేదని వికలాంగుల పింఛన్ మంజూరు చేయాలని కోరారు. బస్వాపురం గ్రామంలో వీఆర్ఏ ఉద్యోగ విషయంలో ఉమ్మడి ఏడు కుటుంబాలకు అర్హత ప్రకారం కేటాయించాలని , అందుకు ఏడు కుటుంబాల ఆమోదం ఉండేలా చూడాలని పలువురు వినతి పత్రాలు అందజేశారు. 10 రెవిన్యూ శాఖ, మున్సిపాలిటీ శాఖ 4, జిల్లా పంచాయతీ అధికారి ఒకటి ఉన్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ భాస్కరరావు, జిల్లా రెవెన్యూ అధికారి పద్మజారాణి, కలెక్టరేటు సూపరింటెండెంట్ రామ్మూర్తి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఆయిల్ ఫామ్ సాగుతో రైతుల ఆర్థికాభివృద్ధి

- రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మెన్ రామకృష్ణారెడ్డి

నవతెలంగాణ-మోత్కూర్
రైతులు తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం వచ్చే ఆయిల్ ఫామ్ సాగుపై రైతులు దృష్టి సారించాలని, తద్వారా రైతులు ఆర్థికాభివృద్ధి సాధించవచ్చని రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మెన్, బీఆర్ఎస్ యాదాద్రి జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి అన్నారు.ఎ మున్సిపాలిటీ పరిధిలోని కొండగడప గ్రామంలో రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు కొండా సోంమల్లు వ్యవసాయ క్షేత్రంలోని 3 ఎకరాల్లో సోమవారం ఆయిల్ ఫామ్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ మొక్కలు నాటుకోవడాని ప్రస్తుతం అనువైన సమయమని, రైతులు మొక్కలు నాటేందుకు పేర్లు నమోదు చేసుకోవాలని, డ్రిప్ ఏర్పాటుకు అధికారులతో సర్వే చేయించుకోవాలని సూచించారు. రైతులు ఆదాయం లేకుండా మూస సాగు విధానంలో ఎప్పుడూ ఒకే రకమైన పంటలు సాగు చేసి ఎక్కువ శ్రమ, పెట్టుబడి పెట్టి నష్టపోవద్దన్నారు. మారుతున్న కాలానుగుణంగా ఆధునిక సాగు పద్ధతులతో తక్కువ పెట్టుబడి, ఎక్కువ ఆదాయం వచ్చే పంటలను సాగు చేయాలని కోరారు. వాణిజ్య పంట అయిన ఆయిల్ ఫామ్ సాగును ప్రభుత్వం అన్ని విధాలుగా ప్రోత్సహిస్తుందని, తక్కువ పెట్టుబడి, చీడపీడల బెడద లేని, కూలీలు ఎక్కువగా అవసరం లేకుండానే ఆయిల్ ఫామ్ సాగు చేయవచ్చని, ఒక్కసారి మొక్కలు నాటితే మూడేండ్ల నుంచి దిగుబడి ప్రారంభమై 40 ఏండ్ల వరకు వాటి నుంచి ఆదాయం వస్తుందని తెలిపారు.



ఎలాంటి దళారీ వ్యవస్థ ఉండదని, రైతుల నుంచి ఆయిల్ ఫెడ్ సంస్థనే పంట కొనుగోలు చేస్తుందని, ఆయిల్ మిల్లు వరకు పంట చేర్చితే రవాణా ఖర్చులు కూడా చెల్లిస్తుందని తెలిపారు. జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగు పెంచడానికి రైతులకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని, రైతులకు మొక్కలు అందుబాటులో ఉంచడానికి పాలడుగులో పెద్ద ఎత్తున నర్సరీ ఏర్పాటు చేసి మొక్కలు పెంచుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పొన్నెబోయిన రమేష్, అడ్డగూడూరు మండల రైతుబంధు సమితి అధ్యక్షుడు తీపిరెడ్డి మేఘారెడ్డి, ఆయిల్ ఫెడ్ జిల్లా అధికారి ప్రవీణ్, హార్టికల్చర్ క్లస్టర్ అధికారి నసీమా , ఏఈవో ముప్పిడి అశోక్ కుమార్, ఆయిల్ ఫెడ్ ఫీల్డ్ ఆఫీసర్ మమత, రైతులు లెంకల వేణు, పసునూరి రాంరెడ్డి, కన్నెబోయిన లింగం, బొడిగె శ్రీను తదితరులు పాల్గొన్నారు.



'కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం'

నవతెలంగాణ-చౌటుప్పల్
రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షులు సుర్వి నర్సింహాగౌడ్ ధీమా వ్యక్తంచేశారు. సోమవారం మున్సిపల్ కేంద్రంలోని 18వ వార్డులో ఆ పార్టీ సమావేశం నిర్వహించారు. అనంతరం నూతనకమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా ఇట్టగోని మురళి, ఉపాధ్యక్షునిగా తూర్పాటి వెంకటేశం, కల్లెం యాదగిరి, ప్రధానకార్యదర్శిగా బండి ముత్యం, కార్యదర్శిగా పస్తం నర్సింహా, కోశాధికారిగా కల్లెం యాదగిరి, ప్రచారకార్యదర్శిగా రాహుల్, గౌరవ అధ్యక్షునిగా మాదగోని గోపాల్‌తోపాటు మరో ఐదుగురు కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో బ్లాక్, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, బోయ దేవేందర్ పాల్గొన్నారు.



వరదబాధితులకు ఆర్థిక సాయం

నవతెలంగాణ- ఆలేరుటౌన్
వరంగల్ ,భూపాలపల్లి , ములుగు జిల్లాలో వరద బాధితులకు యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో జరుగుతున్న తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేన ఆధ్వర్యంలో వరద బాధితులకు నిత్యావసరాల సరుకుల కోసం టీపీసీసీ కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట ఆ పార్టీ రాష్ట్ర నాయకులు తదితరులు ఉన్నారు.



పెండింగ్‌బకాయిలను వెంటనే విడుదల చేయాలి

- ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమ్రాన్

నవతెలంగాణ- భువనగిరి రూరల్
మధ్యాహ్న భోజన వంట కార్మికులకు రావలసిన పెండింగ్ లో ఉన్న బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం పెండింగ్ బిల్లును వెంటనే చెల్లించాలని మధ్యాహ్న భోజన వంట కార్మికులు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం అదనపు కలెక్టర్ వీరారెడ్డి కి, జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణరెడ్డి కి వేర్వేరుగా వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్ బిల్లులు అతి త్వరలో విడుదల చేస్తామని హామీ ఇవ్వడంతో కార్మికులు సమ్మె విరమించారని ,సమ్మె విరమించి నేటికి 20 రోజులు గడుస్తున్నా పెండింగ్ బిల్లులు విడుదల చేయకపోవడం విచారకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ టి యు సి జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ముంతాజ్ బేగం, ఉపాధ్యక్షురాలు వసంత, బుచ్చమ్మ, సంధ్య, లక్ష్మీ నిర్మల, వాణి, అండాలు, కృష్ణవేణి లు పాల్గొన్నారు.

గద్దర్ చిత్రపటానికి నివాళులు



నవతెలంగాణ-చౌటుప్పల్
చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ముందు గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె శిబిరం వద్ద ప్రజా గాయకుడు గద్దర్ చిత్రపటానికి కార్మికులు ఘనంగా నివాళులర్పించారు. పట్టణకేంద్రంలోని 65వ నెంబర్ జాతీయ రహదారిపై గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గద్దర్ అమర్ రహే అంటూ నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు ఎమ్‌డి.పాషా, కార్మికులు మాంద్ర శ్రీను, బిక్షపతి, మారమ్మ, స్వప్న, సంతోష, నవ్య, లక్ష్మయ్య రాజు, నాయకులు కత్తుల పరమేశ్, దోనూరి కృష్ణారెడ్డి, గుంటోజు ఆంజనేయ చారి, గడ్డమీది బాబు, వీరమల్ల లింగస్వామి, సుక్క సుదర్శన్ పాల్గొన్నారు.

సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం

నవతెలంగాణ- మోటకొండూర్
మండలంలోని మాటూరు గ్రామ పంచాయతీ ఆవాస గ్రామాలైన చాకంపల్లి, పెద్దబావి గ్రామాలను కలిపి నూతన గ్రామ పంచాయితీగా ఏర్పాటు చేసినందుకు సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి చిత్రపటాలకు సోమవారం ఆయా గ్రామాల ప్రజలు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఎల్లెందుల మల్లేష్ గౌడ్ ,సర్పంచ్ పోతిరెడ్డి స్వప్న స్కైలాబ్ రెడ్డి, వాకిటి జగదీశ్వర్ రెడ్డి, మల్ల రెడ్డి,మాధవరెడ్డి,యంపల్ల నర్సి రెడ్డి,బొక్క నాగిరెడ్డి,బండ మల్లేష్,ఆకుల స్వామి గౌడ్,ఏర్పుల మహేష్,పేరబోయిన రమేశ్, జల్లరు నర్సయ్య శ్రీను పాల్గొన్నారు.

ఏఎన్ఎంలను పర్మినెంట్ చేయాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం



నవతెలంగాణ -భువనగిరి రూరల్
వైద్య ఆరోగ్య శాఖలో కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న ఏఎన్ఎంలను పర్మినెంట్ చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి, సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారంవైద్య ఆరోగ్య శాఖ లో కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న సిబ్బంది జిల్లా కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపారు. ఈ నిరసనకు ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు. వైద్య సిబ్బంది చేపట్టిన ఆందోళన పోరాటాలకుసీఐటీయూ సంపూర్ణ మద్దతును తెలియజేస్తుందన్నారు. వైద్య శాఖలో రెండవ ఏఎన్ఎంలు, ఈసీఏఎన్ఎంలు, అర్బన్ హెల్త్ సెంటర్స్ ఏఎన్ఎంలు, హెచ్ ఆర్డీ ఏఎన్ఎంలు,ఇతర అన్ని స్కీంలలో గత 20 ఏండ్లుగా పైగా పనిచేస్తున్న వారుఉన్నారని తక్షణమే అందరినీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. వైద్య సిబ్బంది న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని ఈ నెల 8,9 తేదీలలో కలెక్టరేట్ ఎదుట నిర్వహించే కార్యక్రమాలలో , ఈ నెల 15 తర్వాత జరగబోయే సమ్మెలో ఏఎన్ఎంలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి బోడ భాగ్య,యూనియన్ జిల్లా నాయకురాల్లు దనమ్మ, నీలమ్మ, కవిత, నిర్మల, మమత, మాధవి, జయశ్రీ, నాగజ్యోతి, జానకి లు పాల్గొన్నారు.

గుట్ట పట్టణంలో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలి



నవతెలంగాణ -యాదగిరిగుట్ట
యాదగిరిగుట్ట పట్టణంలో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని యాదాద్రి వాకర్స్ అర్బన్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో సోమవారం గుట్ట మున్సిపల్ చైర్మెన్ కమిషనర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వాకర్ సొసైటీ సభ్యులు మాట్లాడుతూ 100 మంది సభ్యులతో వాకర్స్ సొసైటీ ఏర్పాటు చేశామని వారందరికీ సౌకర్యంగా ఉండే విధంగా ఆరోగ్యరీత్యా వ్యాయామం చేసుకోవడానికి ఓపెన్ జిమ్ ,యోగ ధ్యానం చేసుకోవడానికి ఒక హాలు ,కాలకృత్యాలు తీర్చుకునేందుకు మూత్ర విసర్జన శాలా ఏర్పాటు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో యాదాద్రి వాకర్ సొసైటీ అధ్యక్షులు కసావ్రశ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి షేక్ ఉస్మాన్ షరీఫ్ ,కోశాధికారి ఎక్కలదెవి భాస్కర్ ,ఉపాధ్యక్షులు సుదగాని గోపాల్ ,నువ్వుల రమేష్ ,సహాయ కార్యదర్శులు లెంకలపల్లి శ్రీనువాస్ దోర్నాలహరి కార్యవర్గ సభ్యులు శెట్టి శంకర్ ,బందారపు మల్లేష్, కలకుంట్ల శేఖర్ ,తోట సత్యనారాయణ ,సారా కరుణాకర్ ,నగేష్ కాంటేకర్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల మధ్యన వీధుల్లో నిలుస్తున్న మురుగునీరు



- దుర్వాసన, నడిచి వెళ్లలేక ఇబ్బందులు

మోత్కూర్ :మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని అక్షర స్కూల్ వెనకాల గాంధీనగర్ కాలనీలోని ఇళ్ల మధ్య వీధుల్లో మురుగునీరు నిలిచి దుర్వాసన వెదజల్లుతోందని, ఆ బజార్ల గుండా ప్రజలు నడిచి వెళ్లడానికి కూడా ఇబ్బంది పడుతున్నారని యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు మండల సురేష్ తెలిపారు. సోమవారం ఆయన కాలనీలోని వీధుల్లో తిరిగి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ వీధుల్లో మురికి కాలువలు లేకపోవడంతో ఇళ్లలోని వాడకం నీరు, వర్షం నీళ్లు నిలిచి వీధులన్నీ మురికి కూపాలుగా మారాయని, మురికి గుంతల్లో పందులు స్వైర విహారం చేస్తున్నాయని, దుర్వాసనతో దోమలు, ఈగలు పెరిగి ప్రజలు రోగాల భారిన పడుతున్నారని తెలిపారు. వీధులు మురికి గుంతలుగా మారడంతో కాలినడకన వెళ్లలేని పరిస్థితి నెలకొందన్నారు. పేరుకు మున్సిపాలిటీ అయినప్పటికీ బజార్లలో మురికి కాలువలు, సీసీ రోడ్లు నిర్మించడం లేదన్నారు. మున్సిపల్ అధికారులు స్పందించి మురికి కాలువలు, సీసీ రోడ్లు నిర్మించాలని, తక్షణం ఆ బజార్లలో మురికి గుంతలు పూడ్చడంతో పాటు బ్లీచింగ్ చేయాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట మందుల లింగయ్య, కూరెళ్ల రమేష్, అవిలమ్మ, మైసమ్మ తదితరులు ఉన్నారు.

ఇక్కత్ వస్త్రాలను పవర్‌లూమ్ నుంచి తొలగించాలి

- మంత్రి కేటీఆర్‌కు వినతిపత్రం ఇచ్చిన చేనేత కార్మికులు



నవతెలంగాణ -సంస్థాన్ నారాయణపురం
పుట్టపాక ఇక్కత్ వస్త్రాలను పవర్‌లూమ్ నుంచి తొలగించాలని కోరుతూ సోమవారం చేనేత మంత్రి కేటీఆర్ కు పుట్టపాక చేనేత కార్మిక సంఘం నాయకులు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా చేనేత కార్మిక సంఘం జిల్లా నాయకులు వర్గాల చంద్రశేఖర్ మాట్లాడుతూ పుట్టపాక చేనేత కార్మికులు మాత్రమే మగ్గాల పై నేసే వస్త్రాలను కొంతమంది మరమగ్గాలపై కాపీ కొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.పుట్టపాక చేనేత కార్మికులు ఇక్కత్ వస్త్రాల తయారీలో దాదాపు 40 ఏండ్లు గా ప్రసిద్ధి చెందారన్నారు.ఇక్కత్ పరిశ్రమ ఆధారం చేసుకొని ఇతర జిల్లాలకు చెందిన వందలాదిమంది కార్మికులు పుట్టపాక గ్రామానికి వలస వచ్చారన్నారు. ఇక్కత్ వస్త్రాలను కొంతమంది పవర్లూమ్, ప్రింట్ విధానముతో తయారు చేయడం వల్ల పుట్టపాక గ్రామ చేనేత కార్మికులకు పని లేక పూట గాడువని పరిస్థితిలో పడ్డారన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో పుట్టపాక చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు హరివెని రాంబాబు,గంజి హరీష్,రావిరాల మల్లేష్, చిట్టిపోలు నాగరాజు,కోన్న మల్లేష్,చిదిరాల పెంటయ,కుకుడల వెంకన్న,పులిపాటి నాగేశ్వరరావు,నారాయణ,పిల్లలమర్రి ముత్యాలు, చేనేత కార్మిక నాయకులు పాల్గొన్నారు.



'ఎమ్మెల్యేపై చిల్లర మాటలు మానుకోవాలి'

నవతెలంగాణ- ఆలేరు రూరల్
ఆలేరు ఆశాజ్యోతి అభివృద్ధి ప్రదాతపై చిల్లర మాటలు మాట్లాడుతున్న మాట్లాడుతున్న దళిత వ్యతిరేకి బీర్ల ఐలయ్య ఖబర్దార్ అని మాజీ ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు మామిడాల అంజయ్య అన్నారు .సోమవారం మండలంలోని కొలనుపాక గ్రామంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వ విప్పు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి దంపతులను విమర్శించే స్థాయి కాంగ్రెస్ నాయకులకు లేదన్నారు దళిత బందుతో డబ్బులు తీసుకున్నారని ఆరోపిస్తున్న బీర్ల ఐలయ్య బహిరంగ చర్చకు సిద్ధం కావాలన్నారు. చిల్లర రాజకీయాలు చేస్తే నియోజకవర్గంలో తిరగకుండా చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మి ప్రసాద్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు జంగస్వామి, విద్యార్థి విభాగం మండల అధ్యక్షులు భానుచందర్, పిఎసిఎస్ డైరెక్టర్ మల్లేష్ ,వార్డు సభ్యులు గుర్రాల బాలరాజు, జంగా పరశు రాములు ,తోడేటి నరేందర్ నాయకులు వీరస్వామి, కాలందర్ ,సంతోష్ తదితరులు పాల్గొన్నారు..

త్రినిటీ విద్యార్థులను అభినందించిన మంత్రి కేటీఆర్



చౌటుప్పల్:జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా హైద్రాబాద్ లోని బీఎం సార్థ ఫంక్షన్‌హాల్‌లో సోమవారం నిర్వహించిన చేనేత దినోత్సవంలో చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని త్రినిటీ స్కూల్ విద్యార్థులు వివిధ దేశ నాయకుల వేషధారణతో, వివిధ రకాల చేనేత ఉత్పత్తుల కేంద్రాల్లో ఉత్పత్తి అయిన దుస్తులతో ఫ్యాన్సీ డ్రెస్ కాంపిటీషన్‌లో ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శనలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను రాష్ట్ర ఐటీ, టెక్స్‌టైల్స్ హైండ్లూమ్ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు అభినందించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, పాఠశాల ప్రిన్సిపాల్ మంజుల, చైర్మన్ కేవీటీ.కృష్ణారావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సిద్ధిలింగం అకాల మరణం తీరని లోటు

ఆలేరుటౌన్: ఆలేరుకు చెందిన బీజేపీ సీనియర్ నాయకులు సిద్ది లింగం అకాల మరణం తీరని లోటని ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కసం వెంకటేశ్వర్లు అన్నారు. పట్టణంలో సోమవారం సిద్ది లింగం అంతిమయాత్రలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మురళీధర్ రెడ్డి, ఉట్కూరి అశోక్, చిరిగే శ్రీనివాస్, కమిటీకారి కృష్ణ,జంపాల శ్రీను, మహేష్, శ్రీనివాస్ రెడ్డి, బాలయ్య, బాల్రెడ్డి, కుమారస్వామి, దయ్యాల సంపత్ తదితరులు పాల్గొన్నారు.



గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలి

- మండలానికి చేరుకున్న సమరభేరి సైకిల్‌యాత్ర

నవతెలంగాణ-బొమ్మలరామారం
గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలని, విద్యారంగాన్ని పరిరక్షించాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో చేపట్టిన సమరభేరి సైకిల్ యాత్ర సోమవారం మండల కేంద్రానికి చేరుకుంది. మండలంలోని చీకటిమామిడి గ్రామంలో మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బుర్ర అనిల్, వనం రాజు మాట్లాడుతూ...ప్రభుత్వ విద్య అనేది అంగట్లో సర్కుగా మారిందన్నారు. గురుకులాల్లో 1200 విద్యార్థులు ఉన్నా సరిపడ గదులు లేవన్నారు. మౌలిక సదుపాయాలైన తాగునీరు లేదన్నారు. బాత్రూంలు సరిపడా లేవన్నారు. 1200 మంది విద్యార్థులకు సరిపడా టీచర్లు లేరు,వెంటనే టీచర్ పోస్టులను భర్తీ చేయాలని ఖాళీగా ఉన్న గెట్ లెక్చరర్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారుసైకిల్ యాత్రకు రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు ర్యకల శ్రీశైలం, ప్రజాసంఘాల నాయకులు, వీరభద్రం,రాజు మద్దతు తెలిపారు. సమర భేరి సైకిల్ యాత్ర బృంద సభ్యులు లావుడియా రాజు, చింతల శివ వేముల నాగ రాజు, మేకల జలంధర్, ఉగ్గు ఉదయ్ రామోజీ రమణ ,కంబాల సాయి ,పుట్టాల ఉదయ్, నాగారం శివ ,పెరికర రాజేష్, ఆకాష్, వేములకొండ వంశీ, పూతాడి నరేష్,శివరాం,గణేష్,రాజశేఖర్,భారత్,వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

భూదాన్ పోచంపల్లి :సంక్షేమ హాస్టల్ సంరక్షణ ప్రభుత్వ విద్యా పరిరక్షణకోసం ఎస్ఎఫ్ఐసమరభేరి సైకిల్ యాత్ర పోచంపల్లి మండల కేంద్రానికి సోమవారం చేరుకుంది. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులుబుర్ర అనిల్ వనం రాజు మాట్లాడుతూ... పెరుగుతున్న ధరలు అనుగుణంగా మెస్ కాస్మోటిక్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరలు అనుగుణంగా మెస్ కాస్మోటిక్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. సమరభేరి సైకిల్ యాత్ర కు సీఐటీయూ మండల కన్వీనర్ మంచాల మధు మద్దతు తెలిపారు. సమరభేరి సైకిల్ యాత్ర బృంద సభ్యులుచింతల శివ, లావుడియరాజు,వేముల నాగరాజు,మేకల జలంధర్, గంగాదేవి సాయి,పరమేష్ కుమార్,బుగ్గ ఉదయ్ ,రాయారోజు వెంకటరమణ,రాజేష్,అకాక్,ఉదయ్,వంశీ, సాయి,నరేష్ ,గణేష్,మహేష్ ,అజయ్ తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్‌లో చేరిక

నవతెలంగాణ- యాదగిరిగుట్ట
బొమ్మలరామారం మండలం యావతండానుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు 150 మంది సోమవారం బీఆర్ఎస్ లో చేరినట్లు డీసీసీబీచైర్మెన్ గొంగిడి మహేందర్‌రెడ్డి తెలిపారు.పార్టీలో చేరిన వారందరికీ ఆయన కండువాలు కప్పి సాధనంగా ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో ఆ గ్రామ సర్పంచ్ ధీరవత్ శ్రీను నాయక్ ,ఎంపీటీసీ మడిగే నర్సింహులు ,బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు సూర్య నాయక్ ,మాజీ ఎంపిటిసి మాడోత్ శంకర్ ,నాయకులు ధీరావత్ నరసింహ ,మారో శీను పాల్గొనగా పార్టీలో చేరిన వారిలో కాంగ్రెస్ గ్రామ శాఖ మాజీ అధ్యక్షులు మాడోత్ శ్రీను,లింగం నాయక్ ,సీనియర్ నాయకులు మంజు ,మానవత్ పాండు ,బిజెపి నాయకులు రమేష్ పానుబోతు గణేష్ ,సురేష్ తదితరులు పాల్గొన్నారు.



ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-చౌటుప్పల్
చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని న్యూ విశ్వకర్మ కాలనీకి చెందిన స్వర్ణకారుడు పెరికేటి నాగేశ్‌చారి ఇంట్లో ఇటీవల దొంగలు పడి 14 తులాల బంగారు ఆభరణాలు దొంగిలించారు. దీంతో ఆ కుటుంబం ఆర్థికంగా నష్టపోవడంతో ఆ కాలనీ ప్రజలు ఏర్పాటుచేసిన 51వేల రూపాయలను సోమవారం పెరికేటి నాగేశ్‌చారి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డుసభ్యులు ఉష్కాగుల శ్రీనివాస్‌గౌడ్, ఉడుగు కృష్ణగౌడ్, ప్రమోద్, పుల్లాచారి, ఉష్కాగుల పెద్దవెంకటేశ్‌గౌడ్, చిన్నవెంకటేశ్‌గౌడ్, మారోజు వేణు, తన్నీరు లింగస్వామి, మలిగె శ్రీను, కాసోజు సత్యనారాయణ, శివరాజ్, నాగేశ్వర్‌రావు, ఆంజనేయులు, సిలివేరు జంగయ్య పాల్గొన్నారు.

ముత్తమ్మకు నివాళులర్పించిన ప్రియదర్శిని



రామన్నపేట:రామన్నపేట పట్టణానికి చెందిన బొడ్డు ముత్తమ్మ అనారోగ్యంతో మృతి చెందడంతో బి ఎస్ పి నకిరేకల్ నియోజకవర్గ ఇన్‌చార్జి మేడి ప్రియదర్శిని సోమవారం ఆమె భౌతికకాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మేడి సంతోష్, ప్రధాన కార్యదర్శి నకిరేకంటి నర్సింహా, బొడ్డు పరుశురాములు,నకిరేకంటి నరేష్, బొడ్డు నవీన్, నకిరేకంటి హరీష్, మేడి నిఖిల్, గొర్ల నాని, వంగల సాయి తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి

- రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

తెలంగాణ రాష్ట్రంలో ప్రతి కార్మిక సంఘానికి కృషి చేస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. సూర్యాపేట కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం నూతనంగా ఎన్నికైన పాలకవర్గం ఆదివారం రాత్రి హైదరాబాద్‌లోని మంత్రిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలుగీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు రాపర్తి పెద్ద శ్రీనివాస్ గౌడ్ మంత్రికి పుష్ప గుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పని



చేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా పీఎస్ఆర్ సెంటర్లోని గీత కార్మికుల భవనం శిథిలావస్థకు చేరిందని గౌడ పెద్దలు మంత్రి దృష్టికి తీసుకురాగా ఈ మధ్యకాలంలో తాను గీత కార్మికుల భవన్ పరిశీలనకు వచ్చి అవసరమైన నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా కాటమయ్య,ఇంద్రవెల్లి ముత్యాలమ్మ,వనమైసమ్మ అమ్మవార్ల ఆలయాలకు ముందు ఆర్చి నిర్మించే విషయమై గతంలోనే హామీ ఇచ్చినందున వాటి నిర్మాణాన్ని కూడా త్వరితగతిన నిధులను విడుదల చేస్తానని తెలిపారు. కార్మికులకు ఎలాంటి సమస్యలు తలెత్తిన తన దృష్టికి తీసుకురావాలని పాలకవర్గానికి సూచించారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం పాలక మండలి సభ్యులు, గౌడ కౌన్సిలర్లు, గౌడ ప్రజాప్రతినిధులు, గౌడ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా భాస్కర్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-తిరుమలగిరి

కాంగ్రెస్ జిల్లా నాయకులు, నియోజకవర్గ టికెట్‌ను ఆశిస్తున్న భాషపంగు భాస్కర్ జన్మదిన వేడుకలను తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలోని పద్మశాలి కాలనీలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముందుగా తిరుమలగిరి మార్కెట్ యార్డ్ నుండి తెలంగాణ చౌరస్తా మీదుగా పద్మశాలి కాలనీ వరకు డప్పు వాయిద్యాలతో, మహిళల కోలాటాలతో ఘనంగా భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ ,పూలే విగ్రహాలకు భాస్కర్ తమ అనుచరులతో పెద్ద ఎత్తున ర్యాలీగా తరలివచ్చి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా భాస్కర్ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు గద్దర్ మృతికి సంతాపం సూచకంగా ఒక నిమిషం పాటు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో భాస్కర్ అనుచరులు, పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

రెండో ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలి

నవతెలంగాణ-నల్లగొండకలెక్టరేట్

రాష్ట్రంలో వివిధ ప్రభుత్వ ఆసుపత్రులలో పనిచేస్తున్న రెండోవ ఏఎన్ఎం లను రెగ్యులర్ చేయాలని ఏఐటీయూసి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రెండవ జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 16 ఏండ్లుగా పనిచేస్తున్న రెండవ ఏఎన్ఎం లను నేటికీ పర్మినెంట్ చేయకపోవడం విచారకరమని అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ,ఏఎన్ఎం లను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సెకండ్ ఏఎన్ఎంల సంఘం జిల్లా నాయకురాలు బి. అరుణ, సరిత,బి. నాగమణి, వసంత, వి. ఉమారాణి, వై. శోభా రాణి, జే. లలిత, ఏం. పార్వతి,పి. రత్నకుమారి, జీ. పుష్ప చంద్రకళ, అండమ్మ, తదితరులు పాల్గొన్నారు.

మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలి

నవతెలంగాణ-నల్లగొండకలెక్టరేట్

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించి మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దుచేసి కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని సీఐటీయూనల్లగొండ మండల కన్వీనర్ పోలే సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నల్లగొండ మండల ఎంపీడీవో కార్యాలయం ముందు జీపి కార్మికులు నిర్వహిస్తున్న నిరవధిక సమ్మె సోమవారానికి 33వ రోజుకు చేరుకున్నది. మునుగోడు రోడ్డు చౌరస్తాలో కార్మికులు రాస్తారోకో నిర్వహించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ మండల అధ్యక్షులు కాశీ మల్ల రాములు, యూనియన్ సోషల్ మీడియా జిల్లా కార్యదర్శి ఇరిగి ఎల్లేష్, బక్కతొట్ల రేణుక, వడ్డేపల్లి యాదయ్య, పోలే నాగమణి, భద్రమ్మ, చింతకింది భద్రయ్య, ముత్తయ్య, రాములు, రాంబాబు, శ్రీకాంత్, శివ, మల్లేష్, నరసింహ, సూరయ్య, అంజమ్మ, గౌరీబి, పాండు, లింగమ్మ సమీనా" సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్ర

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌టౌన్

గ్రామపంచాయతీ కార్మికచట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తుందని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను, వ్యవసాయ కార్మికసంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పోసనబోయిన హుస్సేన్ విమర్శించారు. సోమవారం పట్టణంలోని ప్రధానరహదారిపై గ్రామపంచాయతీ కార్మికులు రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికుల సంఘం మండలఅధ్యక్షుడు అసామియా, వెంకటరెడ్డి, భూపాల్, నాగరాజు, మదార్,సరిత, శ్రావణి, నాగరాజు, సూర్యనారాయణ, సైదులు,అంజిబాబు, మల్లికార్జున్, సీహెచ్.శ్రీను, రంగారెడ్డి, తాతయ్య, కొండలు, నవీన్, రామయ్య, శ్రీనివాస్‌రెడ్డి,అంజయ్య, నాగేశ్వరరావు, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్: జీపీ కార్మికుల సమ్మెకు డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కాసాని కిశోర్ మద్దతు తెలిపారు. జీపీ కార్మికులు రాస్తారోకో నిర్వహించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షులు ధనియాకుల శ్రీను, సహాయ కార్యదర్శి దోసపటి విజయ్, పాండురంగయ్య, బాలాజీ, నాగయ్య, బాబు, భిక్షం, మట్టయ్య, కృష్ణ, నాగయ్య, రోశయ్య, వెంకటయ్య, లింగయ్య, శీను నాగరాజు, గంగరాజు, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

కోదాడరూరల్: పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో జీపీ కార్మికులు అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు సోమపంగురాధాకృష్ణ, జీపీ కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు పూసపాటి ముత్తయ్య, ఉపాధ్యక్షులు రామారావు, లింగయ్య, కరీం, కొండలు,బాబు, బోడ సైదులు, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్ఎస్: గ్రామపంచాయతీ కార్మికుల ం మండలపరిధిలోని నెమ్మికల్ వద్ద సూర్యాపేట- దంతాలపల్లి ప్రధాన రహదారిపై రాస్తారోకో కు దిగారు. సుమారు రెండు గంటల పాటు రోడ్డుపై ఆందోళన చేయడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. సుమారు కిలోమీటర్ మేర రోడ్డుపై వాహనాలు నిలిచిపోయాయి. సమ్మె బీఎస్పీ, ఐఎఫ్‌టీయూ సంఘాలు మద్దతు తెలిపారు. అనంతరం ఎస్ఐ వెంకట్ రెడ్డి రాస్తారోకో వద్దకు సిబ్బంది వచ్చి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని సర్దిచెప్పడంతో ఆందోళన విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ నాయకులు అల్లుబెల్లి వెంకటరామిరెడ్డి, నర్సిరెడ్డి, వెంకన్న, సైదులు ఫీటర్, అంజయ్య, భిక్షం, తదితరులు పాల్గొన్నారు.

చివ్వెంల: మండలకేంద్రంలో జీపీ కార్మికులు రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

నూతనకల్: జీపీ కార్మికులు సూర్యాపేట-దంతాలపల్లి రహదారిపై ధర్నా నిర్వహించారు. సమ్మెకు సీపీఐ(ఎం) మండలకార్యదర్శి కందాల శంకర్‌రెడ్డి మద్దతు తెలిపారు. పోలీసులు జీపీ కార్మికులను అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ బొజ్జ శ్రీనివాస్ ,ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు పోలేపాక శ్రీనివాస్, వ్యవసాయకార్మికసంఘం మండలకార్యదర్శి పులసరి వెంకటముత్యం,గ్రామపంచాయతీ కార్మికుల జిల్లా నాయకులు నకిరేకంటి సాంబయ్య, గ్రామపంచాయతీ కార్మికుల సిబ్బంది పాల్గొన్నారు.

అనంతగిరి: గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సీపీఐ(ఎం)మండల కార్యదర్శి సూర్యనారాయణ డిమాండ్ చేశారు. జీపీ కార్మికుల సమ్మెకు ఆయన సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు జుట్టుకొండ వీరయ్య, సాదే కోటేశ్వరావు, గోపతి భిక్షమయ్య,గ్రామపంచాయతీ కార్మికులు సత్యనారాయణ, వీరబాబు, విజయ్,సురేష్, హనుమంతు, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

మాడుగులపల్లి: జీపీ కార్మికులు దున్నపోతుకు వినతిపత్రం అందజేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు రొండి శ్రీనివాస్, డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పతాని శ్రీను, కార్మిక సంఘాల జేఏసీ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

మఠంపల్లిగూడ: మండలకేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌లో జీపీ కార్మికులు రోడ్డుపై రాస్తారోకో నిర్వహించారు. సమ్మెకు సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ జిల్లా ఉపాధ్యక్షులు నక్కగిరి, మండల కార్యదర్శి వినోద్, నక్క భిక్షం, నారాయణపురం డీఎస్పీ మండల అధ్యక్షులు



నూతనకల్‌లో...

కొప్పు సంజీవ,జీపీయూనియన్ అధ్యక్ష కార్యదర్శులు వట్టిపల్లి హనుమంతు,ఊరుపక్క లింగయ్య, పెరుమాండ్ల మంజుల, పోలిపల్లి రాములు, ఒంపు ముత్తమ్మ, ఊరుపక్క, భిక్షమయ్య, పోతురాజు, కృష్ణయ్య, ఐతపాక పద్మ, కటికల భారతమ్మ, ఎడ్ల రమణ, గిరి, నర్సింహ, తదితరులు, పాల్గొన్నారు.

చండూరు : తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని అలోపు పిఆర్సి జీవో 60 ప్రకారం 19 వేల కనీస వేతనాలు అమలు చేయాలని జేఏసీ జిల్లా చైర్మన్ చిన్నపాక లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం చండూరు మండల కేంద్రంలో జేఏసీ పిలుపులో భాగంగా స్థానిక చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నపాక లక్ష్మీనారాయణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని, కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు పెంచాలని, ప్రమాదకరమైన మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని, కారోబార్, బిల్ కలెక్టర్ లకు ప్రత్యేక హోదా కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతు సంఘం నాయకులు బండ శ్రీశైలం మాట్లాడుతూ అనేక పోరాటాల ఫలితంగా కార్మికులు కొన్ని హక్కులు సాధించుకున్నారని వాటిని నేటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మార్పులు చేస్తూ కార్మికులను బానిసలుగా మార్చే కుట్ర చేస్తున్నారని ఆరోపించారు మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేసి గ్రామపంచాయతీ కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి బొట్టు శివకుమార్, కల్లు గీత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జెరుపోతుల ధనంజయ, గ్రామపంచాయతీ సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు ఏర్పుల సైదులు, నాంపల్లి శంకర్, దోటీ సుజాత, చారి, వెంకటయ్య, పుష్ప, లింగమ్మ, గడం భిక్షం, మహేందర్, అబ్బయ్య, సతీష్, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

చిట్యాలటౌన్ : చిట్యాల మండలంలో గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మె 32 రోజులకు చేరిన సందర్భంగా సోమవారం కార్మికులు వరిగడ్డి తినుకుంటూ వినూత్న రీతిలో తమ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయూ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు నారబోయిన శ్రీనివాస్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరి వల్ల జీతాలు లేక చాలీచాలని వేతనాలతో కుటుంబాలను పోషించుకోలేక, వరిగడ్డి తిని బతకాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు భిక్షం ప్రధాన కార్యదర్శి మహంకాళి బాలమ్మ,యూనియన్ నాయకులు మల్లయ్య,లలిత,గణేష్,దుర్గమ్మ,నరసింహ, శంకరయ్య,రాములు, మల్లమ్మ,పెద్దలు,స్వామి తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్: గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం స్థానిక మెయిన్ సెంటర్ లో గ్రామపంచాయతీ కార్మికులు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఒంటెపాక వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులు 33 రోజులుగా తమ డిమాండ్ల పరిష్కారం కోసం సమ్మె నిర్వహిస్తున్న ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవ హరిస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు పల్స సైదులు, పబ్బతి శ్రీశైలం, కే వెంకటరెడ్డి, గద్దల విమల, యుగేందర్, అలివేలు పాల్గొన్నారు.

గద్దర్ మృతి పట్ల పలువురి సంతాపం



నవతెలంగాణ-పెద్దవూర

గద్దర్ దశాబ్దాల కాలం పాటు పేద ప్రజల కోసం జీవితాన్ని త్యాగం చేసి ఉద్యమాలు నడిపారని ఆయన మృతి తెలంగాణ కు తీరని లోటని మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి సంతాపం తెలిపారు. వారం రోజుల కింద గద్దర్‌ను ఆస్పత్రికి వెళ్లి కలిసి మాట్లాడనని ఆరోగ్యం మెరుగుపడిందన్నారు. ఆయన తనతో తన ఆలోచనలు, అభిప్రాయాలను చెప్పారన్నారు. ఇంతలోనే ఇలా అవుతుందని అనుకోలేదన్నారు.

దేవరకొండ: తెలంగాణ మాదిగ హక్కుల దండోరా నల్లొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఐబీ ముందు గద్దర్ చిత్రపటానికి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాదిగ హక్కుల దండోరా నల్లగొండ జిల్లా కమిటీ కోఆర్డినేటర్ ఎర్ర ఆంజనేయులు,కట్టకొమ్ము తండా సర్పంచ్ నేనావత్ శివయ్య, మద్దిమడుగు యేసోపు ,అంకూరి దానయ్య ,పోలె పాక ముత్యాలు, యేకుల దానయ్య ,పండ్ల గిరి, తదితరులు పాల్గొన్నారు. ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సోమవారం స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రజా యుద్ధ నౌక గద్దర్ కు శ్రద్ధాంజలి ఘటించారు .ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు .ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు డాక్టర్ ఏకుల రాజారావు ,కంబాలపల్లి వెంకటయ్య ,బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ ,భాస్కరాచారి ,నాగయ్య ,శ్రీను, శంకర్ ,కృష్ణమాచారి ,సైదులు ,చందు నాయక్, పొట్ట సుగుణయ్య ,మాతంగి శ్రీను ,నాగేశ్వరరావు నాయక్ ,ఎండి కాలేజ్ ,చంద్రమౌళి ,తదితరులు పాల్గొన్నారు.

దామరచర్ల: ప్రజాగాయకుడు,ప్రజా యుద్ధనౌక గద్దర్ మృతి పట్ల గ్రామపంచాయతీ కార్మికులు దామరచర్లలో సోమవారం సంతాపం వ్యక్తం చేశారు. ఆయన మృతి అణగారిన వర్గాలకు తీరని లోటని అన్నారు. ఆయన కుటుంబానికి సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి దయానంద్,పాపానాయక్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజా సమస్యలకు పరిష్కారం చూపాలి

నవతెలంగాణ-చివ్వెంల

ప్రజా సమస్యలపై అధికారులు వెంటనే స్పందించి సమస్యలకు పరిష్కారం చూపాలని ఎంపీపీ ధరావత్ కుమారి బాబునాయక్ అన్నారు. సోమవారం మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో పాల్గొని మాట్లాడారు.మండలంలోని వివిధ శాఖల్లోని అధికారులు తమ నివేదికలను చదివి వినిపించారు.అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ మండలంలో ఏ సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ సందర్భంగా సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు తమ గ్రామాలలోని సమస్యలపై అధికారులను నిలదీశారు. బీమ్లా తండా సర్పంచ్ హాముడా మాట్లాడుతూ గ్రామాలలో శానిటేషన్ కు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా అందజేసిన బ్లీచింగ్ పౌడర్, గ్రామాల్లోని మురికి కాలువలలో వెయ్యకుండా గ్రామాల్లోని ఆశా కార్యకర్తలు ఏం చేస్తున్నారో తెలియపరచాలని డాక్టర్ భవానిని కోరడం జరిగింది. శ్మశానవాటికలకు ఉచిత కరెంట్ ఇవ్వాలని ప్రజా ప్రతినిధులు కరెంట్ ఏఈ మల్లయ్యను కోరారు. తెలంగాణ గవర్నమెంట్ ప్రజా ప్రతినిధులను నిర్వీర్యం చేస్తుందని, ప్రభుత్వ కార్యక్రమాలకు ఉపాధి హామీ కూలీలను వాడుకుంటున్నారని, కొంతమంది అధికారులు పారిశుద్ధ కార్మికులను సొంత పనులకు వాడుకుంటున్నారని, ప్రజా ప్రతినిధులు,అధికారులు సమావేశాలకు రావడంలేదని , వట్టి ఖమ్మం పహాడ్ ఎంపీటీసీ వాసుదేవరావు సభ దృష్టికి తీసుకువచ్చారు. గ్రామాల్లో ఉపాధి హామీలో నిర్మించుకున్న బాత్రూంల బిల్లులను వెంటనే విడుదల చేయాలని, గుంపుల గ్రామాల్లోని పాత బావులను పూడ్చాలని, సుమారు 80సంవత్సరాలు ఉన్న వృద్ధ మహిళకు వితంతు పెన్షన్ ఎందుకు రావడం లేదని, ఎప్పటి లోగా ఆమెకు పెన్షన్ అందజేస్తారో తెలియజేయ్యాలని సర్పంచ్ నాతాల రాంరెడ్డి ఎంపీడీఓను కోరారు.కొన్నేండ్ల నుండి దరఖాస్తులు చేసుకొని ఎదురు చూస్తున్న ఎస్సీ కార్పొరేషన్ లోన్లను ప్రభుత్వం వెంటనే మంజూరు చేసిలబ్ధిదారుకలు అందజేయాలని, సాదా బైనామా లో తొలగించిన భూములను నిజమైన రైతులకు వెంటనే పట్టా పాస్‌బుక్ అందించాలని చందుపట్ల ఎంపీటీసీ కోడి బండ్లయ్య అధికారులు విజ్ఞప్తి చేశారు. కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై కొత్త ఓటర్లను నమోదు చేయించాలని , ఓటర్ లిస్టులో చనిపోయిన ఓటర్లను తొలగించడానికి బీఎల్‌ఓ లకు సహకరించాలని తహసీల్దార్ రంగారావు కోరారు. సర్వసభ్య సమావేశానికి ఏడుగురు సర్పంచులు మాత్రమే హాజరయ్యారు.అనంతరం జీపీ కార్మికులు ఎంపీపీకి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ ధరావత్ కుమారి బాబునాయక్, తహసీల్దార్ రంగారావు, ఎంపీడీఓ లక్ష్మి, సీడీపీఓ శ్రీవాణి, పలు శాఖల అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ - రాజాపేట

పట్టణ కేంద్రానికి చెందిన గట్టు పోచమ్మ, గట్టుఎల్లమ్మలు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. వారి కుటుంబాలకు కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య సహకారంతో 50 కిలోల చొప్పున బియ్యం ఇరు కుటుంబాలకు పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మహేందర్ గౌడ్, పట్టణ అధ్యక్షులు ఐరేని నవీన్ కుమార్, శ్రీరాముల ప్రశాంత్, గోల్కొండ బిక్షపతి, బాలయ్య , తదితరులు పాల్గొన్నారు.



సీపీఎస్‌ను వెంటనే రద్దు చేయాలనిధర్నా పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ - భువనగిరి

సీపీఎస్ (కాంట్రిబ్యూటరీ పెన్షన్) విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యు ఎస్ పి సి) ఆధ్వర్యంలో ఈనెల 12న జిల్లా కలెక్టరేట్ వద్ద నిర్వహిస్తున్న ధర్నా పోస్టర్‌ను సోమవారం జిల్లా కేంద్రంలో యూఎస్‌పీఎసీ జిల్లాప్రతినిధులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రతినిధులు మిరియాల దామోదర్ , మెతుకు సైదులు, ఎస్. భాస్కర్, మైలారం సత్తయ్య ఎస్ సతీష్, బి. బాలయ్య , చామల శ్రీధర్, సయ్యద్ అలీ, పాల్గొన్నారు.

కార్మికుల పట్ల మొండివైఖరి వీడాలి

- **జీపీఏఏసీ జిల్లా చైర్మెన్ దాసరి పాండు**

నవ తెలంగాణ-భువనగిరి రూరల్

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కరించే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరి తగలదని గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మిక జేఏసీ జిల్లా చైర్మెన్‌దాసరి పాండు అన్నారు. సోమవారం భువనగిరి మండల కేంద్రంలో సమ్మెలో భాగంగా తహసీల్దార్ కార్యాలయం ఎదుట రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంగ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయడంలో నిర్లక్ష్యం ఎందుకన్నారు. వెంటనే న్యాయమైన డిమాండ్స్ పెరుగుతున్న దరాలకు అనుకూలంగా నెలకు 19వేల రూపాయలు చెల్లించాలని ఈఎస్‌ఐ కల్పించాలని ఐడెంటి కార్డులు చెల్లించాలనిడిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ, నాయకులు స్వామి, ఐలయ్య, శంకర్, కుమారు, ఆంజనేయులు, యాదగిరి, కోటేష్, ఎల్లేష్, బుజ్జమ్మ, అనిత, రేణుక, లక్ష్మీ లు పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : మండలంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయం ముందు జిపి కార్మికుల సమ్మె 33 వ రోజుకు చేరుకున్న సందర్భంగా జేఏసీ మండలా అధ్యక్షుడు రమేష్ మాట్లాడుతూ తమ డిమాండ్లను నెరవేర్చే వరకు సమ్మె కొనసాగిస్తామన్నారు రాష్ట్ర ప్రభుత్వానికి మా గోస పట్టడం లేదా అని ప్రశ్నించారు .ఈ కార్యక్రమంలో రామ నర్సింహారెడ్డి, ఉప్పలయ్య, ప్రతాపరెడ్డి, ప్రవీణ్ ,మహేష్ ,శివ ,రమేష్ ,పంచాయతీ సిబ్బంది జాంగిర్ ,యాకోబ్ ,యాదయ్య, లక్ష్మి దివ్య తదితరులు పాల్గొన్నారు.

బొమ్మలరామారం: సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జీపీ కార్మికులు చేపట్టిన సమ్మె సోమవారం 33వ రోజు కొనసాగింది. కార్మికులు ఎంపీడీఓ కార్యాలయం ఎదుట బోనాలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు ర్యాకలశ్రీశైలం మాట్లాడుతూ.. ఏండ్ల తరబడి వెట్టి చాకిరి చేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో కాలయాపన తగదన్నారు. ఈ కార్యక్రమంలో మేడమైన వెంకటేష్ ,దొంతుల భాగ్య జాంగిర్ ,సత్యనారాయణ, నవీన్, బాలు, హరీష్, బాలయ్య, లక్ష్మీకాంత్ ,లక్ష్మి, పెంటమ్మ ,దేవమ్మ, సుశీల ,మైలారం ,లక్ష్మి, ఎల్లమ్మ బుజ్జి ,బాలయ్య సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట : మండల గ్రామ పంచాయతీ కార్మికులు తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని 33 రోజులుగా సమ్మె చేస్తున్న కార్మికులకు స్థానిక లయిన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం లయిన్ నాయకులు డాక్టర్ పనకంటి భాస్కర్ రావు సహకారంతో వంటా వార్పు కార్యక్రమాన్ని


భువనగిరి రూరల్


తుర్కపల్లి

నిర్వహించారు. ఈ సందర్భంగా సమచేస్తున్న కార్మికులకు సంఘీభావం తెలిపి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. కార్మికుల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని లయన్స్ క్లబ్ నాయకులు డాక్టర్ వనకంటి భాస్కర్ రావు, గాలయ్య, బొట్టు శంకరయ్య, తాటికొండ సూర్యనారాయణ ఈ సందర్భంగా కోరారు. అంతకుముందు కార్మికులు 33వ రోజు సమ్మె సందర్భంగా తలకిందులుగా నిలబడి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ మండల ప్రధాన కార్యదర్శి నకరికంటి రాము, శుభకోటి శ్రీనివాస్ చారి, ముత్యాల సాయిలు, పాలెం స్వామి, గాదె ఎల్లయ్య, కొండగడప నవీన్, జింక లింగయ్య, మంటి నాగరాజు, గాదె సాయిలు, ఉప్పునూతల నరసింహ, మేడి రామచంద్రు, మంటి నాగరాజు, బుడిది మారయ్య, బాచుపల్లి సైదులు,

మెండె లావణ్య, కొమ్ము లక్ష్మమ్మ, పెద్ద లక్ష్మమ్మ గాదె మంగమ్మ, రేవనపల్లి సాలమ్మ, నల్ల నవనీత, తుర్కపల్లి రాములు, మంచాల రేణుక, చిత్రకంటి శోభ, కొమ్ము కవిత, బందెల ముత్తమ్మ, జింక లక్ష్మమ్మ బందెల మొత్తమ్మ, బందెల ముత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్ : యాదగిరిగుట్ట ఎంపీడీవో కార్యాలయం ఎదుట గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె సోమవారం 33వ రోజు కొనసాగింది. అనంతరం సమ్మెలో భాగంగా పట్టణంలో రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో చేశారు. ఈ కార్యక్రమంలో మండల జేఏసీ అధ్యక్షులు డి. రామనర్సయ్య ఉపాధ్యక్షులు బి. బాలరాజు, ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాస్, బి.నరసింహ, సహాయ కార్యదర్శి ఎన్.నర్సింహులు, కోశాధికారి స్వామిదాస్, ఎ.నవీన్, కార్యవర్గ సభ్యులు జి.స్వప్న, జగత్ రెడ్డి, సత్యనారాయణ, మొగులయ్య, కృష్ణ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తుర్కపల్లి : మండల కేంద్రంలోని సోమవారం గ్రామపంచాయతీ కార్మికులు రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్ , సీపీఐ మండల కార్యదర్శి సిల్వర్ దుర్గయ్య , బీజేపీమండల అధ్యక్షులు కొక్కొండ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. కార్మికుల సమస్యల పట్ల మొండి వైఖరి ప్రదర్శిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు .ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండలాధ్యక్షులు తలారి మాతయ్య, గ్రామపంచాయతీ సంఘం మండల అధ్యక్షులు పల్లెపాటి లక్ష్మీనరసింహ, ఉపాధ్యక్షులు ఎరుకల స్వామి గౌడ్ ,ప్రధాన కార్యదర్శి కాసరబోయిన శ్రీశైలం, ప్రచార కార్యదర్శి భూషి శేఖర్, కోశాధికారి టి కృష్ణ ,కార్యవర్గ సభ్యులు ధనావత్ మల్లేశం, బాద్శా బుజ్జయ్య ,బాలాజీ ,గోపాల్, గణేష్ ,సంతోష, భువనేశ్వరి ,పద్మ ,పోచమ్మ, లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

రాజాపేట : మండలకేంద్రంలో జీపీ కార్మికులు రాస్తారోకో నిర్వహించారు. కాసేపు ప్రజా రవాణా నిలిచిపోయింది. అదేవిధంగా ప్రజాయుద్ధ నౌక గద్దర్ కు కార్మికులందరూ అశ్రునివాళులర్పించారు.. ఈ కార్యక్రమంలో ఎడ్ల రామయ్య, ఎడ్ల లక్ష్మణ్, వేముల హేమలత ,మడోత్ వసంత, కోయ వరలక్ష్మి, మాచర్ల రాజయ్య, కొమ్ము రేణుక, కోయ కనకయ్య ముక్క.ఎల్లయ్య మెడి మల్లయ్య తాళ్లపల్లి సత్తయ్య, కొమ్ము కిష్టమ్మ ,నగరం నర్సమ్మ , ఇంజ లక్ష్మీ, ఇంజ ప్రభాకర్ , భూపతి బాలచందర్ , కుడుదుల రాజు, వెంకటాపురం మహేందర్ , తదితరులు పాల్గొన్నారు.

భూదాన్ పోచంపల్లి : గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని పట్టణ కేంద్రంలో సోమవారం సీఐటీయూ ఆధ్వర్యంలో చౌటుప్పల్ చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రైతు సంఘం , కాంగ్రెస్ పార్టీ బీసీ సంఘం నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు మంచాల మధు మాట్లాడుతూ తెలంగాణ గ్రామపంచాయతీ కార్మికులు సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం చాలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాక మల్లేశం, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోటా రామచంద్రారెడ్డి మాట్లాడుతూ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించేంతవరకు రైతు సంఘం వారికి పూర్తి మద్దతుగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వర్గ సభ్యులు గూడూరు బుచ్చిరెడ్డి పిల్లాయపల్లి మాజీ సర్పంచ్ లక్ష్మీపతి సమ్మె శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలపడం జరిగింది చాంద్ పాషా లింగస్వామి ఉపేందర్ గంగయ్య యాదగిరి మల్లయ్య శంకరయ్య నరసింహ సరిత బాబు స్వామి దుర్గయ్య అమృత ఐలమ్మ ఉమా స్వప్న రాణి యాదమ్మ జయమ్మ మనీలా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు .

ప్రజా గాయకుడు గద్దర్‌కు నివాళులు

నవతెలంగాణ- ఆలేరురూరల్

ప్రజా గాయకుడు గద్దర్ మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ మండలంలోని శర్బనాపురం గ్రామంలో గ్రామపంచాయతీ ముందు పలు పార్టీల నాయకులు గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి సోమవారం నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యవర్గ సభ్యులు సుధ గాని సత్య రాజయ్య, బుగ్గ నవీన్ ,ఉప సర్పంచ్ గడ్డమీది నరేష్, జర్నలిస్టు సిరిగిరి స్వామి ,బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బిక్షపతి ,మాజీ అధ్యక్షుడు కందుల గోవర్ధన్ ,మాజీ పాల సెంటర్ చైర్మెన్ సురేష్ ,వార్డు సభ్యులు సుధా గాని నరేందర్ ,మాజీ సర్పంచ్ నరసయ్య, నవీన్ ,సంతోష్ ,మల్లేష్ ,నరసింహ, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: ప్రజా గాయకుడు,విప్లవ రచయిత గద్దర్ అకాల మృతి ప్రజా ఉద్యమాలకు,ప్రజా కళలకు తీరనిలోటని పలువురు ఉద్ఘటించారు.సోమవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద గద్దర్ చిత్రపటానికి పలువురు అఖిలపక్ష రాజకీయ పార్టీల నాయకులు,సామాజిక,దళిత బహుజన వేదిక నాయకులు కళాకారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బచ్చనబోని గాలయ్య,కాంగ్రెస్ మండల కమిటీ అధ్యక్షులు ఏపూరి సతీష్, సీపీఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ,బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి సూర్య పెళ్లి శివాజీ, సీఐటీయూాయూ నాయకులు దోనూరు నరసింహారెడ్డి,మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ,కుమ్మరి హక్కుల పోరాట అధ్యక్షులు చిలువేరు అంజన్న,మైనార్టీ నాయకులు ఎండి రహీం షరీఫ్, కంకణాలగూడెం సర్పంచ్ శైలజ సత్యనారాయణ, ఐఎన్టియుసి నాయకుడు కరంటోతు ప్రజ్ఞా నాయక్,బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు తెలంగాణ భిక్షం,లారీ బిక్షం, ఎమ్మార్పీఎస్ నాయకులు వలిగొండ యాదయ్య,కాంగ్రెస్ బీసీ నాయకులు రత్తుపల్లి యాదయ్య,చిలువేరు నరసింహ, జక్కల శ్రీశైలం,రైతు సంఘం అధ్యక్షులు జక్కిడి యాది రెడ్డి, కళాకారులు పాశం రాములు,కలకొండ సంజీవ,పల్లె గోపాల్ రెడ్డి, అంబేద్కర్ సంఘం మాజీ అధ్యక్షులు బల్లెం రామస్వామి, తదితరులు పాల్గొన్నారు.

ఆలేరుటౌన్ : ప్రజా గాయకుడు, విప్లవ కవి , తెలంగాణ మాలిదశ ,తొలి దశ ఉద్యమ నేత గద్దర్ మృతి చెందిన సందర్భాన్ని పురస్కరించుకొని ఆలేరు పట్టణంలో సోమవారం సీపీఐ కార్యాలయంలో చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో పరశురాములు, జానమ్మ, ఇంజయమలత, పోతు ప్రవీణ్, రావనర్సయ్య, దూడల లింగం, కిష్టయ్య ,రాజారెడ్డి, జంగా సరళ, నాగమణి ,అండాలు, నీలమ్మ, అలిమ బేగం, మల్లయ్య, లక్ష్మి , శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి : ప్రజా యుద్ధనౌక గద్దర్ మృతికి సంతాపంగా భువనగిరి ముస్లిం జేఏసీ ఆధ్వర్యంలో భువనగిరి జిల్లా కేంద్రం లోని బాబు జగజ్జీవన్ రాం చౌరస్తా వద్ద వారి చిత్ర పటానికి పూల తో నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జేఏసీ నాయకులు ఆబిద్ అలీ, హమీద్ పాషా, ఇంతియాజ్, అతహర్ మాట్లాడుతూ పేద ప్రజల ఆశా జ్యోతి, ఉద్యమకారుడు, కవి, గాయకుడు గద్దర్ అకాల మరణం యావత్తు తెలుగు ప్రజలకు తీరని లోటని అన్నారు.తెలంగాణ రాష్ట్ర సాధనకై కాలికి గజ్జ కట్టి, సంకలో డప్పేసుకుని తన ఆటా , పాట ద్వారా రాష్ట్ర ప్రజలను ఉత్తేజ పరిచి ప్రత్యేక రాష్ట్ర సాధన లో కీలక పాత్ర పోషించిన మహానుభావుడని కొనియాడారు.ఈరోజు గద్దర్ అన్న మన మధ్యన లేకపోవడం చాలా బాధాకరమైన విషయమన్నారు. ఆయన ఆటా, పాటలు ఎల్లప్పుడూ ప్రజల్లో ఉంటాయాని అన్నారు. గద్దరన్న జీవిత చరిత్రను తెలంగాణ పాఠ్య పుస్తకాలలో చేర్చాలని ప్రభుత్వాన్ని ముస్లిం జేఏసీ పక్షాన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో జేఏసీ నాయకులు జావిద్ ఖాద్రి, ఇబ్రహీం,ఇస్తియాక్,రషీద్, ఇసాక్,వాహేద్,తాజీర్, నసీర్,హైదర్,షోయిబ్ పాల్గొన్నారు.

బీజీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాధితులకు ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ- నకిరేకల్

బీజీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇరువురు బాధితులకు ఫౌండేషన్ చైర్మెన్ బచుపల్లి గంగాధరరావు ఆర్థిక సహాయం అందజేశారు. మండలంలోని పాలెం గ్రామానికి చెందిన నిరుపేద మాచర్ల ఉపేందర్ పక్షవాదంతో బాధ పడుతుండగా వారిని పరామర్శించి వైద్య ఖర్చుల నిమిత్తం రూ. పదివేలు, నోముల గ్రామానికి చెందిన ఎల్లమకంటి జానకి రాములు అనారోగ్యంతో బాధపడుతుండగా అతనిని పరామర్శించి తక్షణ అవసరాల నిమిత్తం రూ. 5000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సామ మల్లమ్మ నాయకులు సామ రవీందర్ రెడ్డి, పి. మల్లారెడ్డి, చింత శివ, గుండె గోని నాగరాజు, చౌకోని ప్రభాకర్, చింత వెంకన్న, లింగారెడ్డి, భాగ్యరాజు, ఉదయ్ పాల్గొన్నారు.



సర్దార్ సర్వాయి పాపన్న జయంతి పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-నకిరేకల్

బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 373 వ జయంతిని ఈ నెల 13న హైదరాబాదులోని రవీంద్ర భారతిలో నిర్వహించనున్నట్లు జై గౌడ్ జాతీయ అధ్యక్షులు వట్టికూటి రామారావుగౌడ్ పేర్కొన్నారు. సోమవారం నకిరేకల్ పట్టణంలోని అశ్విని హాస్పిటల్ ఆవరణలో జయంతి గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్దార్ పాపన్న జయంతి వేడుకలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు కొండ జానయ్య గౌడ్,కౌన్సిలర్స్ కొండ శ్రీను గౌడ్, నాయకులు చేవుగోని లక్ష్మీ నారాయణ, రాచకొండ వెంకన్న , మాధగోని సైదులు, కొండ లక్ష్మణ్ , చేవుగొనీ శంకర్, కొండ యాదగిరి, చేవుగోనీ వెంకన్న, కొండ శ్రీను, గుడుగుంట్ల వెంకన్న, సమ్మెట నగేష్ పాల్గొన్నారు.

గద్దర్ మరణం సమాజానికి తీరని లోటు

నవతెలంగాణ-చిట్యాల

ప్రజాయుద్ధనౌక గద్దర్ మరణం సమాజానికి తీరని లోటని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కత్తుల లింగస్వామి తెలిపారు. సోమవారం చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలో గద్దర్ మృతి పట్ల ఆయన చిత్రపటానికి పూలమాలలు లేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మార్క్సిజం లెనినిజం మావో ఆలోచన విధానంతో ఎన్నో సంవత్సరాలుగా ప్రజలను చైతన్యవంతం చేసి ఉద్యమాల వైపు వేలాది మందిని తయారుచేసిన గొప్ప నాయకుడు గద్దర్ఆశయాలను కొనసాగిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో గుండ్రాంపల్లి గ్రామ సర్పంచ్ రత్నం పుష్ప, రత్నం నరసింహ, దుబ్బ కుమార స్వామి, పానుగుల వెంకటేశం, సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి కత్తుల యాదయ్య, బిఆర్ఎస్ గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి బుస్సు వరప్రసాద్, వార్డు మెంబర్ గోపగోని నరసింహ, మారగోని అంజయ్య, బొడిగ బక్క శెట్టి, ఎండి గాలిప్, మదార్, రాములు, గోపిగోని అచ్చులు, బొడిగ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

భారత్‌బంద్ విజయవంతం

నవతెలంగాణ-మిర్యాలగూడరూరల్

మణిపూర్‌లో కుకీ ప్రజల మీద జరిగిన దాడులకు నిరసనగా, ఈవీఎంల రద్దు రద్దుచేసి దాని స్థానంలో బ్యాలెట్ పేపర్లను పెట్టాలని, బీసీల కులగనన చేయాలని, రైతులకు వ్యతిరేకంగా ఏర్పాటు చేసిన చట్టాలను తొలగించాలని డిమాండ్ చేస్తూ సోమవారం తలపెట్టిన భారత్ బందు విజయవంతమైందని రాష్ట్రీయ ఆదివాసి ఏక్తా పరిషద్, భారత ముక్తి మోర్చా, బహుజన క్రాంతి మోర్చా నాయకులు అన్నారు.సోమవారం వారు మిర్యాలగూడలో మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణంలో అందరూ బంద్‌కు సహకరించారన్నారు. దేశానికి స్వాతంత్రం వచ్చి 75 ఏండ్లు గడిచినప్పటికీ ఆదివాసులకు, ముస్లిములకు, క్రిస్టియన్లకు, బీసీలందరిపై దాడులు జరుగుతున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో యూసుఫ్, జానీబాబా, మహమ్మద్ చావుస్, రవికుమార్, నాయుడు, భారత ముక్తి మోర్చా, బహుజన క్రాంతి మోర్చా, వజ్రగిరి అంజయ్య, మోసిన్,బీఎంపీ పట్టణ అధ్యక్షుడు, పూల వెంకటేష్, వైహెచ్‌పీఎస్ మేదరి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాలు బిడ్డకు శ్రేష్ఠం

నవతెలంగాణ-చండూర్

అప్పుడే పుట్టిన పిల్లలకు తల్లిపాలు పట్టించడం శ్రేష్ఠమైనవి అని అంగన్వాడీ టీచర్ నాగలక్ష్మి, గ్రామ సెక్రెటరీ నరేష్ తెలిపారు. సోమవారం తల్లి పాల వారోత్సవాల్లో భాగంగా మండలంలోని ధోని పాముల గ్రామంలో గర్భిణీ స్త్రీలకు, చిన్నారులకు గ్రామంలో ర్యాలీ తీసుకుంటూ అవగాహన కల్పించారు. ముర్రుపాలు పట్టించడం వలన రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలు, చిన్నారులు టీచర్లు పాల్గొన్నారు.

రవాణారంగం కార్మికుల సమస్యలపై దేశవ్యాప్త ఉద్యమం

నవతెలంగాణ-నల్లగొండకలెక్టరేట్

రవాణా రంగంలో పనిచేస్తున్న జీపు, కారు, లారీ, ఆటో, డీసీఎం తదితర వాహనాల డ్రైవర్ల సంక్షేమానికి ట్రాన్స్పోర్ట్ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఎలక్ట్రిసిటీ స్టోర్ ప్రయివేటు ట్రాన్స్‌ఫోర్ట్ డ్రైవర్స్ యూనియన్(సీఐటీయూ) కార్యాలయంలో యూనియన్ జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రవాణా రంగంలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపైన దేశవ్యాప్త ఉద్యమం చేపట్టనున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన మోటార్ వాహన చట్టం-2019



కార్మికులకు తీవ్ర నష్టం చేసేవిధంగా ఉందని ఈ చట్టాన్ని ఉపసంహరించే వరకు పెద్దఎత్తున పోరాటాలకు సిద్ధం కావాలని కార్మికులకు పిలుపునిచ్చారు. అక్టోబర్6న అన్ని రాష్ట్రాల రాజధానిలో దేశ వ్యాప్తంగా పెద్ద ఎత్తున పోరాట కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు తెలియజేశారు. అనంతరం యూనియన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులు దండంపల్లి సత్తయ్య, గౌరవ సలహా దారులు బొల్లం యాదయ్య, నిర్మనమెట్ల వెంకన్న, అధ్యక్షులు జక్కల సాయి,ఉపాధ్యక్షులు కొండూరు బిక్షపతి,ప్రధాన కార్యదర్శి వేముల రామకృష్ణ,సహాయ కార్యదర్శి మామిడి ప్రభాకర్, కోశాధికారి పోగుల రాజశేఖర్, మరో 6 గురుని కార్యవర్గ సభ్యులు వేముల వెంకన్న, కే.మల్లిబాబు, కే. జానీ, డి. లింగయ్య, బి. యాదయ్య, ఎండి. సలీం, లగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

పేదప్రజల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

నవతెలంగాణ-దేవరకొండ

సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం ఇతర రాష్ట్రాలకు ఆదర్శమని దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు.సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దేవరకొండ నియోజకవర్గంలోని 13మందికి రూ.2.60లక్షలు సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కును బాధితులకు ఎమ్మెల్యే అందజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచులఫోరం మండలఅధ్యక్షుడు దొందేటి మల్లారెడ్డి,కుంభంశ్రీశైలంగౌడ్,బొడ్డుపల్లికృష్ణ,కుంభం నరేష్,రమావత్ కొండల్,పాలగోని రవీందర్‌రావు, వస్కుల కృష్ణయ్య, వెంకటేశ్, శివ,మధు, పాల్గొన్నారు.

కోటయ్యకు ఘన నివాళులు

నవతెలంగాణ-పెదవూర

పెద్దవూర మండలం తెప్పలమడుగు గ్రామానికి చెందిన యాదాలభిక్షమయ్య, యాదాల యాదయ్య ల తండ్రి యాదాల కోటయ్య మరణించడంతో సోమవారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మన్నెం రంజిత్ యాదవ్ మృతుదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.అంతిమ యాత్రలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు జానపాటి లక్ష్మణ్, బీఆర్ఎస్మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు తరిపెద్దులు, సర్పంచ్ తనయుడు పల్లెబోయిన శంకర్, మాజీ సర్పంచ్ కుంటిగొర్ల చెన్నయ్య, పెద్దగొల్ల కట్టెబోయిన రామలింగయ్య, బీఆర్ఎస్వీ నాగార్జునసాగర్ నియోజకవర్గ నాయకులు కుంటిగొర్ల రాజశేఖర్, వార్డుమెంబర్లు తరి నాగయ్య, అర్రూరి కొండల్, తరి శివ, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఐతబోయిన సైదయ్య గౌడ్, పల్లెబోయిన పరమేష్, తరి కృష్ణయ్య, కట్టెబోయిన సైదులు, తరి రామాంజి, ఈరబోయిన లక్ష్మయ్య, కట్టెబోయిన వెంకటయ్య, జానపాటి రామలింగయ్య తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

గర్భిణులు తప్పనిసరిగా పౌష్టికాహారం తీసుకోవాలని సీడీపీఓ మమత,వైద్యాధికారి మొయినుద్దీన్ కోరారు.తల్లిపాల వారోత్సవాల సందర్భంగా కలెక్టర్ ఆదేశానుసారం సోమవారం మండలంలోని ఆలగడప ప్రాథమికఆరోగ్యకేంద్రంలో 35 మంది గర్భిణులకు డాక్టర్ మొయినుద్దీన్ వైద్య పరీక్షలు నిర్వహించారు.అనంతరం ఆరోగ్యలక్ష్మి భోజనం అందించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు రాధిక, నజీమా, రేవతి, సుశీల,పద్మ,మాధవి, లీల, హెల్త్ సూపర్వైజర్లు ప్రభాకర్, విజయ,అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

పిల్లలకు ఆకలి నిర్ధారణ పరీక్షలు

నవతెలంగాణ-అడవిదేవులపల్లి

కలెక్టర్ ఆదేశాల మేరకుకొత్తనందికొండ, అడవిదేవులపల్లి అంగన్వాడి కేంద్రం నందు ఐసీడీఎస్, హెల్త్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో నెలల శిశువు నుండి5సంవత్సరాల పిల్లలు బరువుకు తగిన ఎత్తు,జబ్బ,చుట్టుకొలతలను తీసి వారి యొక్క ఆరోగ్య స్థితిని గుర్తించి అతి తీవ్రలోప పోషణకు గురి అయిన పిల్లలకు సోమవారం డాక్టర్ ఉపేందర్‌రావు ఆకలి పరీక్ష నిర్వహించారు.ఆకలి పరీక్షలో ఫెయిల్ అయిన పిల్లలను జిల్లా కేంద్రంలో గల ఎన్ఆర్సీ ॰ రెఫర్ చేయాలని సూచించారు.అనంతరం గర్భిణులకు, బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రమావత్ బాలునాయక్,ఐసీడీఎస్ సూపర్‌వైజరు నాగమణి, సీహెచ్ఓ షాహిద్,ఎంఎల్‌హెచ్‌వీ బేబీ, అంగన్వాడీ టీచర్స్ మాధవి, వినోజ, ఆశావర్కర్ ఎం.నాగమణి, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.



ప్రజా సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-మిర్యాలగూడరూరల్

తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 9 ఏండ్లవుతున్నప్పటికీ తెలంగాణ సమాజం ఆశించిన విధంగా ప్రజా సమస్యలు పరిష్కారం కాలేదని ఏఐకేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వస్కుల మట్టయ్య అన్నారు. సోమవారం తెలంగాణ ప్రజా సంఘాల పోరాట నివేదిక రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టి అనంతరం కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో సీఎం కేసీఆర్ ప్రజలకు అనేక హామీల నుంచి అమలు చేయలేదన్నారు. పెరిగిన నిత్యావసాధనలు ప్రజలకు అందుబాటులో లేని ఉపాధి పనులు, విద్యారంగంలో విద్యార్థుల సమస్యలతో అవస్థలు పడుతున్నారని ఆయన అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని ఆయన డిమాండ్ చేశారు. గృహ లక్ష్మీ పథకం కింద ఇండ్లు లేని నిరుపేదలకు 10 లక్షల రూపాయలు ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో సైదమ్మ మోహన్‌నాయక్, గోపి, పోతుగంటి కాశి, రామంజి జ్యోతీ, కిరణ్, గడ్డి వీరయ్య ఆమని, సందీప్, నాగమ్మ, లచ్చయ్య సుకన్య, మౌనిక, సాలమ్మ గురవయ్య, లింగమ్మ, చంద్రమ్మ, రవి పాల్గొన్నారు.

రాజీవ్‌గాంధీ ఆన్‌లైన్ క్విజ్ కాంపిటీషన్ ఫలితాలు త్వరలో విడుదల

నవతెలంగాణ-మిర్యాలగూడరూరల్

జూన్ 2 ,3, 4,8 తేదీల్లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాజీవ్‌గాంధీ ఆన్లైన్ క్విజ్ కాంపిటీషన్ ఫలితాలు ఆగస్టు నెలాఖరున లేదా సెప్టెంబర్ మొదటి వారంలో కాంపిటీషన్ నిర్వాహకులు విడుదల చేస్తారని ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు హరిప్రసాద్ సోమవారం తెలిపారు.విద్యార్థులు ఎవరు అధైర్యపడొద్దని, స్క్రూట్నీ జరుగుతుందన్నారు.అనుకున్న దాని కంటే ఎక్కువ విద్యార్థులు పాల్గొనడంతో ఫలితాల విడుదలలో ఆలస్యమైందన్నారు.మెరిట్ ప్రకారం బహుమతులను ఏఐసీసీ జాతీయ నాయకులు రాహుల్‌గాంధీ లేదా ప్రియాంక గాంధీ చేతుల మీదుగా ఇవ్వడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్టు తెలిపారు.

మృతుని కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-తిరుమలగిరిసాగర్

మండలకేంద్రానికి చెందిన కూర పుల్లమ్మ భర్త కూర ముత్యాలు(75) సోమవారం ఉదయం మృతి చెందారు.నిరుపేద కుటుంబం కావడంతో ఆమె పరిస్థితి ఇబ్బంది కరంగా మారింది ఈ విషయం తెలుసుకున్న మండలకేంద్రానికి చెందిన బి ఆర్ ఎస్ మండల నాయకులు పగడాల సైదులు మృతుని కుటుంబాన్ని పరామర్శించి ,వారి కుటుంబానికి రు. 10 వేలు ఆర్థిక సాయం చేశారు.ఆయన వెంట అమాలి మేస్త్రి కోటేష్ ,అమాలి కార్మికులు సిహెచ్ శ్రీను ,పి కొండయ్య ,ఎస్కే చాందుపాషా ,ఏ సైదులు, పి అంజయ్య ,ఏ కోటయ్య , నాగులు ,సేవా ,మల్లయ్య తదితరులు ఉన్నారు.

రామన్నగూడెంతండాను నూతన గ్రామపంచాయతీ ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-పెదవూర

మండలంలోని రామన్నగూడెం తండాను నూతన గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రమావత్ నరేష్‌నాయక్ కోరారు.సోమవారం మండల కేంద్రంలో మాట్లాడుతూ,పెద్దవూర మండలంలోని పొట్టివాణితండా గ్రామపంచాయతీ కింద హెబిటేషన్‌గా రామన్నగూడెం, తుమ్మ చెట్టు, ఎనిమిదితండా గ్రామాలలో 1600 ఓటర్లు ఉన్నారన్నారు. ఈ గ్రామాలకు పొట్టి వాణి తండా గ్రామానికి రెండు కిలోమీటర్ల పైచిలుకు దూరం ఉన్నదని, మూడు గిరిజన తండాలను కలిపి 700 ఓటర్లు ఉన్నారని తెలిపారు.రామన్నగూడెంతండా, ఎనిమిదితండా, తుమ్మచెట్టుతండాలు కలిసి రామన్నగూడెంతండా గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని గతంలో పెద్దఎత్తున ప్రజలు నిరసనలు కూడా తెలిపారన్నారు.ఇప్పటికైనా గిరిజన ప్రజల ఆవేదనను పరిగణలో తీసుకొని నూతన గ్రామపంచాయతీగా రామన్నగూడెంతండాను ప్రకటించాలని కోరారు.

ఎర్ర రమేశ్‌కు పాదయాత్రకు స్వాగతం

నవతెలంగాణ-మిర్యాలగూడరూరల్

నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ మరోసారి గెలవాలని కోరుకుంటూ అనుముల మండలం నుండి కోదాడ మండలం ఎర్రవరం గ్రామంలో కొలువైన శ్రీ లక్ష్మీనరసింహ దేవాలయం వరకు ఎర్ర మహేష్ చేపట్టిన పాదయాత్ర సోమవారం మిర్యాలగూడకు చేరుకుంది. ఈ సందర్భంగా బీఆర్ఎస్వీ నాయకులు మహేష్ పాదయాత్రకు స్వాగతం పలికి ప్రభుత్వ పాఠశాలలో ఆయన్ను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి ఎండి.షోయబ్, పట్టణ యువజన సంఘం ఉపాధ్యక్షులు ఎర్రమల్ల దినేష్, నాయకులు మహేష్ నాయుడు, శ్రీనాథ్, అంజి, పవన్, వంశీ, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

శాసన సభ ఎన్నికలకు ముందే ఆటోలను కొండపై అనుమతించాలి

నవతెలంగాణ -యాదగిరిగుట్ట

శాసనసభ ఎన్నికలకు ముందే కొండపైకి ఆటోలను అనుమతించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు డిమాండ్ చేశారు .సోమవారం స్థానిక ఆ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రంలో యాదాద్రి దేవాలయం పుణ్యక్షేత్రం పై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి చేశారని ఈ కారణంగా స్థానిక ప్రజలకు ఎంతో ఉపయోగంగా ఉంటుందని భావించారని కానీ కొండపై నడిపిస్తున్న ఆటోలుపైకి రాకుండా నిషేధం విధించడంతో 300 మందికి పైగా



రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు.గత 500 రోజులుగా ఆటో కార్మికులు ధర్నాలు చేస్తున్నప్పటికీ పట్టించుకునే నాదుడె లేకుండా పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కొండపైకి ఆటోలు అనుమతించాలని లేనిపక్షంలో రాబోయే ఎన్నికల్లో ప్రభుత్వానికి ఆటో కార్మికులు తను గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ,మండల కార్యదర్శి జిల్లా జానకిరాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి పేరబోయిన మహేందర్, ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు గోరేటి రాములు మండల కార్యదర్శి గోపగాని రాజు మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు పేరపోయిన పెంటయ్య నాయకులు గుండు వెంకటేష్ ,కల్లపల్లి మహేందర్ పుష్పమా ,భాగ్యమ్మ పేరబోయిన స్వామి తదితరులు పాల్గొన్నారు.



కుంభం ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ -భువనగిరిరూరల్

మండలంలోని ఆకుతోట భావి తండాకు చెందిన గిరిజన మహిళలు, బొల్లెపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ బీఆర్ఎస్ నాయకుడు కుంభ అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో సోమవారంబీఆర్ఎస్‌లో చేరారు. చేరిన వారిలో గిరిజన మహిళలు రంగమ్మ, యాదమ్మ, కనకమ్మ, ఇన్నమ్మ, హస్లి,బులమ్మ, రాజ్లి, సుగుణ, లక్ష్మి, చిరంజీవి ,బొల్లేపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు వీరాస్వామి, బాబురావు, అమ్మదాస్, సుదర్శన్ గౌడ్, కొండల్, శ్రీనివాస్, బాలరామ్, సురేష్, నర, భీస్మ , నందనం గ్రామానికి చెందిన ఎంపీటీసీ మట్ట శంకర్ బాబు, కె కృష్ణ కుమార్ (కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు), కె లింగాస్వామి (ప్రధాన కార్యదర్శి) పాటు మరో 60 మంది నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

గృహలక్ష్మి పథకానికి మహిళలకు ప్రాధాన్యత

నవతెలంగాణ- ఆలేరుటౌన్

గృహ లక్ష్మి పథకంలో మహిళలకే ప్రభుత్వం తగిన ప్రాధాన్యత కల్పించిందని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గృహలక్ష్మి ఇంటిని మహిళ పేరిటే మంజూరు చేస్తారని,ఇంటి నిర్మాణానికి కావాల్సిన ఖాళీ జాగా ఉండాలని తెలిపారు. లబ్ధిదారుడు లేదా ఆ కుటుంబ సభ్యుల పేరిట ఆహార భద్రతా కార్డు ఉండాలని పేర్కొన్నారు. లబ్ధిదారుడు తనకు నచ్చిన డిజైన్‌లో ఇంటిని నిర్మించుకోవచ్చుని,ఇప్పటికే ఆర్సీసీ రూఫ్‌తో కూడిన ఇల్లు ఉన్నా, జీవో 59 కింద లబ్ధి పొందినా పథకం వర్తించదని,ప్రతి నియోజకవర్గంలోని లబ్ధిదారుల్లో ఎస్సీలు 20 శాతం, ఎస్టీలు 10 శాతం, బీసీ, మైనార్టీలు కలిపి 50 శాతం ఉండాలని పేర్కొన్నారు. నిధుల విడుదల అధికారం జిల్లాల్లో కలెక్టర్లు, గ్రేటర్ హైదరాబాద్ కమిషనర్‌దే బాధ్యత ఉంటుందని, ఇంటి నిర్మాణం పూర్తయ్యాక 'గృహలక్ష్మి' లోగోను తప్పనిసరిగా అతికించాలని పేర్కొన్నారు. గృహలక్ష్మి పథకం అమలంతా ఆన్‌లైన్‌లో చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని, ఇందుకోసం సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ పర్యవేక్షణలో గృహలక్ష్మి పేరుతో ప్రత్యేకంగా పోర్టల్‌ను, మొబైల్ యాప్‌ను రూపొందించనుందని పేర్కొన్నారు. జిల్లాల వారీగా ప్రజల నుంచి కలెక్టర్లు దరఖాస్తులను ఆహ్వానిస్తారని,అర్హుల జాబితాను కలెక్టర్లే ఫైనల్ చేయనున్నారని,దశల వారీగా జిల్లా ఇన్‌చార్జిమంత్రి ఇండ్లను మంజూరు చేస్తారని, ఇల్లు లేని నిరుపేదల దరఖాస్తు చేసుకోని ప్రభుత్వ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

'గొంగిడి దంపతులను విమర్శించే స్థాయి ఐలయ్యకు లేదు'

నవతెలంగాణ -ఆలేరుటౌన్

రాష్ట్ర ప్రభుత్వ విప్ ,ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత , డీసీసీబీ చైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి ను విమర్శించే స్థాయి కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి బీర్ల ఐలయ్యకు లేదని ఎస్సీ సెల్ టౌన్ ప్రెసిడెంట్ కొనపురం నాగరాజు సోమవారంఒక ప్రకటనలో పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిషలు కృషి చేస్తున్న ప్రభుత్వ విప్ గొంగిడి సునితా మహేందర్ రెడ్డి దంపతులపైకాంగ్రెస్ నాయకులు అర్థరహిత ఆరోపణలు చేయడం సిగ్గుచేటని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన దళిత బందు దళిత పేదలకు అందజేయడంలో అవకతవకలు జరిగాయని తప్పుడు ప్రచారాలు చేయడం సరికాదని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పై ఆరోపణలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.

దుప్పట్లు పంపిణీ

నవతెలంగాణ -చౌటుప్పల్ రూరల్

మండలంలో నేలపట్ల గ్రామంలో చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని చేనేత కార్మికులకు సివిల్ టెక్ ఫార్మా కంపెనీ ఆధ్వర్యంలో 30మంది చేనేత వృద్ధమహిళ కార్మికులకు నేలపట్ల ఎంపీటీసీ తడక పారిజాతమోహన్ నేత,సివిల్ టెక్ ఫార్మా కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ వంగాల మధుసూదన్ దుప్పట్లు పంపిణీ చేశారు. చేనేత కుటుంబాల ఆర్థిక స్థితిగతులను నూలు రంగులు గురించి,మగ్గం యొక్క పనితీరును తెలుసుకున్నారు. చేనేత కుటుంబానికి చెందిన ఆగ్రామ ఎంపిటిసి తడక పారిజాతమోహన్ నేత లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సివిల్ టెక్ ఫార్మా కంపెనీ డైరెక్టర్ వంగాల పద్మ, పద్మశాలి సంఘం నాయకుడు కందగట్ల బాలరాజు ఆగ్రామ ప్రజలు పాల్గొన్నారు.

పాఠశాల గ్రంథాలయానికి పుస్తకాలు, అల్మరా అందజేత

నవ తెలంగాణ-మోత్కూర్

మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గ్రంథాలయానికి సోమవారం ఆ పాఠశాల 1988-89 బ్యాచ్ పూర్వ విద్యార్థులు పుస్తకాలు, అల్మరా అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు ఇ.రాంప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి, పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి పూర్వ విద్యార్థులు, దాతలు చేయూతనివ్వాలని కోరారు. పాఠశాల గ్రంథాలయానికి పూర్వ విద్యార్థులు పుస్తకాలు, అల్మరా అందజేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు బండ నర్సిరెడ్డి, పులిపాటి రమేష్, పోచం సోమయ్య, కొయ్యలకారి నరేందర్, బయ్యని రాజు, ఎడ్ల శ్రీను, అవిశెట్టి సుధాకర్, బిరుదు శ్రీను, కాంబోజు భాను ప్రకాష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఈవీఎంపై అవగాహన

నవతెలంగాణ -ఆలేరు రూరల్

మండలంలో రాజానగరం ,గుండ్లగూడెం, శివ లాల్ తండా గ్రామాలలో ఈవీఎం, వీవీప్యాట్‌లపై ఓటర్లకు సోమవారం ఏపీఎం మీనా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ఆరుట్ల లక్ష్మీప్రసాద్ రెడ్డి, ఎస్ రెడ్డి మహేందర్ రెడ్డి ,సీసీ సరస్వతి అంగన్వాడి టీచర్లు ,బి ఎల్ వోలు వీఆర్ఏలు వివో ఏ లు తదితరులు పాల్గొన్నారు.

కార్మిక మహా ధర్నాను విజయవంతం చేయాలి

నవతెలంగాణ -రాజాపేట

కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధాలను నిరసిస్తూ ఈ నెల9, 10 తేదీలలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జరిగే కార్మిక మహాధర్నాను విజయవంతం చేయాలని జిల్లా సిపిఐ కార్యదర్శి కొల్లూరి రాజయ్య సోమవారం ఏఐటీయూసీమండల కార్యదర్శి మూల పోచయ్య ఆధ్వర్యంలో గోడపత్రికను విడుదల చేశారు. బిజెపికి హటావో దేశ్ కే బచావో క్వ్యాట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో దేశాన్ని కాపాడుకుందాం అని తెలియజేశారు . దేశవ్యాప్త సమ్మెకు కార్మికులు అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కొల్లూరు రాజయ్య సిపిఐ మండల కార్యదర్శి చిగుర్ల లింగం, సిపిఐ గ్రామ శాఖ అధ్యక్షుడు మూలా హరినాథ్, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు

నవ తెలంగాణ- ఆలేరు టౌన్

ఆలేరు పట్టణంలో సోమవారం జాతీయ చేనేత దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని , పద్మశాలి సంఘం నాయకులు, పలువురు ప్రముఖులు , కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. పలువురు ఘనంగా నివాళులర్పించారు.

కమలమ్మ జనార్దన్ గార్డెన్ ఆవరణలో పద్మశాలి సంఘం సమావేశం నిర్వహించగా, జిల్లా అధ్యక్షులు చిరాందాసు ధనుంజయ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. గట్టు రాజు సమావేశానికి అధ్యక్షత వహించారు.బోట్ల సంపత్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు

చింతకింది మురహరి, రాష్ట్ర ఈసీ మెంబర్ జగన్మోహన్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేశం , ఆర్టిఏ సభ్యులు పంతం కృష్ణ, ఎ ఎం సి .పాశికంటి శ్రీనివాస్, డైరెక్టర్ పత్తి వెంకటేష్,పి.అనిత, చింతకింది వెంకటేశ్వర్లు,ఎ.బాలస్వామి , ప్రచార కార్యదర్శి చింతకింది కృష్ణ, చిక్క శ్రవణ్ కుమార్,పి.బాలరాజు, గుర్రం నరసింహులు, దయ్యాల సంపత్, చింతకింది ప్రకాష్, రచ్చ సత్యనారాయణ ,అంకం మల్లేశం , శ్యామల సిద్ధులు, ఆర్.వెంకటేశం, గుండు మధు, బింగి నరసింహులు, సిద్దుల పద్మ, జ్యోతి, ఎలగందుల ఋషి తదితరులు పాల్గొన్నారు.

మోత్కూర్ : జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ మన్నెగూడ బీఆర్ కన్వెన్షన్ లో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సుకు సోమవారం మోత్కూర్ నుంచి చేనేత కార్మికులు, నాయకులు తరలివెళ్లారు. తరలివెళ్లిన వారిలో చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పాశికంటి లక్ష్మీనర్శయ్య, జిల్లా కార్యదర్శి పొచం కన్నయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు, నాయకులు కూరపాటి రాములు, గంగుల నర్సయ్య, కొక్కుల సత్యనారాయణ, లక్ష్మయ్య, వేముల నర్సయ్య, చింతకింది సోమరాజు, వంగరి రాములు, దోర్ణం గోపయ్య, శ్రీను, వంగరి అంబవ్వ, పెండం శ్రీను తదితరులు ఉన్నారు.

సురేష్ రెడ్డిని పరమార్శించిన మాజీ ఎంపీ బూర

నవతెలంగాణ - భువనగిరి

హైదరాబాదులోని బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ చికిత్స పొందుతున్న భువనగిరి కి చెందిన సీనియర్ పాత్రికేయులు ఏనుగు సురేష్ రెడ్డిని భువనగిరి పార్లమెంట్ మాజీ సభ్యులు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ సోమవారం పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు.కుటుంబ సభ్యుల, డాక్టర్ నుండి వివరాలు సేకరించారు.

బెంగాల్ ఎంపీ దీపామున్షిని కలిసిన ఉపేందర్ రెడ్డి

నవ తెలంగాణ -ఆలేరుటౌన్

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జ్ వెస్ట్ బెంగాల్ ఎంపీ దీపా మున్షి, ఎఐసిసి జనరల్ సెక్రెటరీ కేసీ వేణుగోపాల్ ని, హైదరాబాదులోని గాంధీభవన్లో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగామ ఉపేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. పూలబోకే అందజేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా డీసీసీ అధ్యక్షుడు పదవి తనకు ఇవ్వాలని కోరారు.

గద్దర్ పేరిట హైదరాబాదులో స్మారక కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ - రాజాపేట

ప్రజా గాయకుడిగా, జననాట్యమండలి వ్యవస్థాపక సభ్యులుగా, తన పాటల ద్వారా, తెలంగాణ ప్రాంత ప్రజల హక్కుల కోసం సంస్కృతిక ఉద్యమాన్ని నిర్మాణం చేసిన ప్రజా యుద్ధ నౌక గద్దర్ చిత్రపటానికి సోమవారం మండల కేంద్రంలో అఖిలపక్షాల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం నేత జూకంటి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ సుదీర్ఘకాలం పీడత వర్గాల హక్కుల కోసం రాజీలేని పోరాటాన్ని కొనసాగించిన గద్దర్ లాంటి గొప్ప మహానేతను కోల్పోవడం తెలంగాణ సమాజానికి తీరని లోటన్నారు.గద్దర్ పేరిట హైదరాబాద్ కేంద్రంలో స్మారక కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు ఊట్కూరి అశోక్ గౌడ్, నెమిల మహేందర్ గౌడ్, చిగుళ్ల లింగం, గుంటి మధుసూదన్ రెడ్డి, బెడిదే వీరేశం, ఎర్రగోకుల జస్వంత్ , రాములు తదితరులు పాల్గొన్నారు.



రూ. 35 వేల ఆర్థిక సాయం

నవతెలంగాణ -రామన్నపేట

రామన్నపేట మండల కేంద్రాన్ని చెందిన సీనియర్ ఎలక్ట్రీషియన్ ఎం. డి. మహమ్మద్ అలీ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందడంతో రామన్నపేట ప్రైవేట్ ఎలక్ట్రిషన్ వర్కర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం మహమ్మద్ అలీ కుటుంబానికి రూ35 వేల లను అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ మండల అధ్యక్షులు ఏటెల్లి శ్రీనివాస్ మాట్లడుతూ ప్రతి ఎలక్ట్రిషన్ కార్మికునికి యూనియన్ అండగా ఉంటుందని అన్నారు. ప్రతి ఒక్కరు యూనియన్ లో సభ్యత్వం తీసుకోవాలని దాంతో పాటుగా లేబర్ కార్డును పొందాలని ఆయన సూచించారు. ప్రతి ఎలక్ట్రిసియన్ సభ్యులు ఇతరులకు సహాయ సహకారాలు అందించడంలో ముందుండాలని కోరారు. ఈ సందర్భంగా మహ్మదలి కుటుంబానికి సహయ సహకారాలు అందించిన యూనియన్ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎం. డి. యూసఫ్, కోశాధికారి ఎండి జావిద్, గౌరవ సలహాదారులు పోనుగోటి లింగారావు, గౌరవ అధ్యక్షులు ఎండి జమ్మీరుద్దీన్, ఎలక్ట్రికల్ దుకాణ యజమానులు షేక్ ఖదీర్ పాషా, అబ్దుల్ వహీద్, మహమ్మద్ సోహెల్, కసిరెడ్డి ఇంద్రారెడ్డి, సభ్యులు షేక్ ఫిరోజ్ పాషా, బాకురి శివ,అల్లా బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలి

నవతెలంగాణ -వలిగొండ రూరల్

కాంగ్రెస్ బలోపేతానికి ప్రతి నాయకుడు, కార్యకర్త కృషిచేయాలని ఆ పార్టీ సీనియర్ నాయకులు పంజాల రామాంజనేయులు గౌడ్ అన్నారు. సోమవారం మండలంలోని అరూరులో ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామశాఖ అధ్యక్షునిగా బుర్ర నర్సింహాను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలోనూ కాంగ్రెస్ పార్టీ పటిష్టంగా ఉందని, పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి కాంగ్రెస్ నాయకుడు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో పాశం సత్తిరెడ్డి, పోత్నక్ ప్రమోద్ కుమార్, కసుబ శ్రీనివాసరావు, బడుగు సత్యనారాయణ, తుమ్మల యుగంధర్ రెడ్డి, వాకిటి అనంత రెడ్డి, గుండు దానయ్య, బద్దం సంజీవరెడ్డి,గూడూరు వెంకట్ రెడ్డి, పబ్బు శ్రీనివాస్ సామ రాంరెడ్డి, బెలిదే శ్రీనివాస్, ఆరూరి నరసింహ, వనగంటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.